నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
వరంగల్-ములుగు
మంగళవారం | జులై 16, 2024 | www.navatelangana.com

గ్రీన్ ఫీల్డ్ హైవేను బ్రౌన్ ఫీల్డ్ హైవేగా మార్చాలి

నవతెలంగాణ-పర్వతగిరి

గ్రీన్ ఫీల్డ్ హై వేను బ్రౌన్ ఫీల్డ్ హైవేగా మార్చాలని పర్వతగిరి మండలంలోని ఏనుగల్‌కు చెందిన బాధిత రైతులు సోమవారం స్థానిక తహసీల్దార్ టి వెంకట స్వామికి పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అంద జేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మేము భూములు ఇవ్వడానికి మొదటి నిండి వ్యతిరేకిస్తున్నామని,చిన్నసన్నకారు రైతులమని,ఈ భూములు మా జీవనాధారమని ఈ భూముల్లో సంవత్సరానికి రెండు,మూడు పంటలు వేసుకుని సారవంతమైన భూములుగా మార్చుకున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం ఇట్టి గ్రీన్ ఫీల్డ్ హై వేను రద్దు చేయాలన్నారు. లేదంటే మాకున్న డిమాండ్లను గ్రీన్ ఫీల్డ్ హై వే ను బ్రౌన్ ఫీల్ గా మార్చాలని, బాధిత రైతులకు ఎకరాకు రూ.10కోట్లు నష్ట పరిహారం చెల్లించాలని, టోల్ ప్లాజా రుసుములో 70శాతం బాధిత రైతులకు ఇవ్వాలని పలు డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు ధంశెట్టి నరసింగం, నల్లపు దేవేందర్ శ్రీనివాస్, సాంబయ్య, రాములు, భిక్షపతి, మదార్, కుమారస్వామి, దేవేందర్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



క్రమ శిక్షణతో కూడిన విద్యను అలవర్చుకోవాలి

ఎస్సై ప్రవీణ్ కుమార్

నవతెలంగాణ-పర్వతగిరి

విద్యార్థులు క్రమ శిక్షణతో కూడిన విద్యను అలవర్చుకోవాలని వర్ధన్నపేట ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపారు. వర్ధన్న పేట పట్టణంలోని వుష్కస్ పాఠశాలలో ఇన్వెస్ట్ టీచర్ సెర్మనీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వర్ధన్నపేట ఎస్సై ప్రవీణ్‌కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. పిల్లలకు నాయకత్వ లక్షణాలు, సమయపాలన బాధ్యత, ఇతరులతో సత్సంబంధాలు, క్రమశిక్షణకు కూడిన విద్యతో పాటు మంచి నడవడికను కల్గి ఉండాలని చెప్పారు. వాటితో పాటు సమాజంలో జరుగుతున్న సైబర్ నేరాల గురించి మొబైల్ వాడకం గురించి 100డయల్ గురించి విద్యార్థులకు క్లుప్తంగా వివరించారు. కార్య క్రమంలో కరస్పాండెంట్ సిస్టర్ మేరీ అంటోనీ, ప్రధానోపాధ్యాయురాలు సిస్టర్ డైసీ, అడ్మినిస్ట్రేటర్ సిస్టర్ జెనీఫర్, సిస్టర్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



స్నేహితుడి కుటుంబానికి ఆర్థికసాయం

నవతెలంగాణ-నెక్కొండ

నెక్కొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2003-04 సంవత్సరంలో విద్యనభ్యసించిన విద్యార్థులు తోటి మిత్రుడు చనిపోగా ఆ కుటుంబానికి ఆర్థిక తోడ్పాటు నందించి అండగా నిలిచారు. మండలంలోని గుండ్రపల్లికి చెందిన బొంత శ్రీనివాస్ ఇటీవల నెక్కొండ నుంచి ఇంటికి వెలుతున్న క్రమంలో రోడ్డు ప్రమాదానికి గురై చనిపోయాగా మృతుడికి ఇద్దరు పిల్లలకు అండగా నిలువాలని ఆలోచించిన శ్రీనివాస్ ఎస్సెస్సీ మిత్రులు ఆర్థిక బరోసాను కల్పించారు. మిత్రులందరూ పోగుచేసుకుని శ్రీనివాస్ కుటుంబానికి రూ.30 వేల ఫిక్స్‌డ్ డిపాజిట్ పత్రాన్ని సోమవారం అందించి ఆర్థిక బరోసాతోపాటు అండగా ఉంటామని ధీమా కల్పించారు. 2003-04 బ్యాచ్ స్నేహితులు నెక్కొండ మండలంలో పలువురు స్నేహితుల కుటుంబాలకు ఆర్థిక బరోసాను కల్పిస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు.



దాతృత్వం చాటుకున్న స్నేహితులు

నవతెలంగాణ-చెన్నారావుపేట

మండల పరిధిలోని క్రీస్తునగరం గ్రామానికి చెందిన ఎర్ర మార్త అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. ఈ విష యాన్ని తెలుసుకున్న మతుని కుమారుడి, కుమా ర్తెలతో జల్లి జెడ్పీఎస్ఎస్ స్కూల్‌లో పదో తరగతి చదువుకున్న స్నేహితులు సోమవారం తోటి స్నేహితులను పరామర్శించారు. మృతుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. అనంతరం రూ.5వేలు నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో బండి అశోక్, కూస రాజ్‌కుమార్, ముస్కు నర్సయ్య, మేడిద లక్ష్మణ్, ముస్కు రాజు, జర్పుల యాకన్న పెంతల నరేందర్, రూపిక హేమంత్‌కుమార్, దాసరి రాజు, ధరావత్ ఈరియా, ఎండీ రాజమహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.



కోళ్ల పందెం రాయుళ్ల అరెస్ట్

నవతెలంగాణ-వాజేడు

వాజేడు పోలీస్‌స్టేషన్ పరిధిలోని లక్ష్మీపురం, గెర్రగూడెం గ్రామాల శివారులో కోడి పందాలు ఆడుతున్నారనే సమాచారం మేరకు సోమవారం వారిని పట్టుకుని కేసు నమోదు చేసినట్టు ఎస్సై రుద్ర హరీశ్ తెలిపారు. గేర్రగూడెం ఊర చెరువు దగ్గర కొంతమంది వ్యక్తులు కోడి పందాలు ఆడుతూ పోలీసుల రాకను గమనించి పారిపోతుండగా, వారిని వెంబడించి, 14మందిని అదుపులోకి తీసుకొని వారి వద్ద ఉన్న కోడిపుంజులను, కత్తులను రూ,28,900ను స్వాధీనం పర్చుకొని, వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రుద్ర హరీష్ తెలిపారు.



వాలీబాల్ పోటీల్లో శ్రీహర్ష విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-కాశిబుగ్గ

రూరల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో కాశీబుగ్గ ఓ సిటీలో జరిగిన వాలీబాల్ పోటీలలో ఆరేపల్లి సమీపంలోని శ్రీహర్ష పాఠశాలకు చెందిన విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచి జిల్లాలో మొదటి స్థానాన్ని కైవాసం చేసుకున్నారు. ఈ సంద ర్భంగా సోమవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో పాఠశాల డైరెక్టర్స్ వెంకటరాజు, శివానంద్ ప్రిన్సిపల్ శ్రీధర్ పీఈటీలు రవీందర్, సురేష్, రమేష్, ఉపాధ్యాయులు గెలుపొందిన విద్యార్థులను అభినందించారు. ఈసందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ రూరల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో శనివారం ఓ సిటీలో జరిగిన జిల్లాస్థాయి అండర్ 14, అండర్ 17 బాలుర విభాగంలో చెందిన విద్యార్థులు పాల్గొని వాలీ బాల్‌లో జిల్లా ప్రథమస్థానం కైవాసం చేసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.



మత్తు పదార్థాలకు యువత బానిసలు కావొద్దు: ఎస్సై

నవతెలంగాణ-నెక్కొండ

యువతీ, యువకులు మాధక ద్రవ్యాలు, మత్తు పదార్థాలకు బానిసలై బంగారు భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దని నెక్కొండ ఎస్సై మహేందర్ అన్నారు. నెక్కొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ ఈ.కరుణశ్రీ అధ్యక్షతన విద్యార్థులకు గంజాయి, మాధక ద్రవ్యాల వినియోగంపై అవగాహన సదస్సు నిర్వహించారు. సమావేశంలో ఎక్సైజ్ సీఐ నరేష్‌రెడ్డి, అధ్యాపకులు చందా రమాణాకర్, ప్రభాకర్, సంపత్, ఆనందం, రంజిత్‌కుమార్, కీర్తి, భీమేందర్, శ్రీలత, బిక్షపతి, లక్ష్మణ్, బాబు తదితరులు పాల్గొన్నారు.



బిర్యానీ సెంటర్లకు నోటీసులు

నవతెలంగాణ కథనానికి స్పందన

నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ పరిధిలో గల బిర్యానీ సెంటర్లు, హోటళ్లకు, చికెన్, మటన్ అమ్మకాలు జరిపే సెంటర్లకు సోమవారం గ్రామ పంచాయతీ ద్వారా నోటీసులు జారీ చేసినట్లు ఎంపీడీఓ శంకర్ తెలిపారు. ఆదివారం నాడు 'నవతెలంగాణ' దినపత్రికలో ప్రచురితమైన 'ఛీ...కంపు' అనే వార్తా కథనానికి స్పందించిన అధికారులు నోటీసులు జారీ చేశారు. నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, పారిశుద్యం, శుభ్రత కోసం ప్రతీ ఒక్కరూ కషి చేయాలని, ప్రధానంగా బిర్యానీ సెంటర్లు, హోటళ్ల యజమానులు రోడ్లపై చెత్తాచెదారాన్ని వేయకూడదని హెచ్చరించారు. ప్రజారోగ్యానికి విఘాతం కలిగిస్తే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



వన మహోత్సవ లక్ష్యాలను వందశాతం పూర్తి చేయాలి

పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క

నవతెలంగాణ-ములుగు

వన మహోత్సవ లక్ష్యాలను వందశాతం పూర్తి చేయాలని పంచాయతీ రాజ్ శాఖ మంత్రి మంత్రి సీతక్క అన్నారు. సోమవారం మండలంలోని ఇంచర్ల ఎర్ర గట్టమ్మ వద్ద 63హెక్టార్ల విస్తీర్ణంలో ఉన్న గట్టమ్మ ఏకో పార్క్‌లో 75వ వన మహోత్సవం కార్య క్రమాన్ని కలెక్టర్ దివాకర టీఎస్, ఎస్పీ శభరీస్, సీసీఎఫ్ ప్రభాకర్, ఐఎఫ్ఎస్‌లతో కలిసి మంత్రి మొక్కలు నాటి ప్రారంభించారు. మేడారం ప్రాంతంలో వనదేవత దర్శనం కోసం అనేకమంది భక్తులు వస్తున్నారని, దీంతో అటవీ విస్తీర్ణాన్ని కోల్పోయే ప్రమాదం ఉంది కాబట్టి ఇక్కడికి వచ్చే భక్తులతో మొక్కతో మొక్కులు చెల్లిస్తాం అంటూ వారితో మొక్కలు నాటించే ప్రయత్నం చేయాలని సూచించారు.'మొక్కతో-మొక్కులు చెల్లిస్తాం' అనే నూతన విధానాన్ని అమలు చేయాలని సూచించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ చిన్న తనంలో వన మహోత్సవం గురించి పుస్తకాలలో ప్రత్యేకంగా చదువుకున్నామని, కానీ నేడు ప్రభుత్వం ఆధ్వర్యంలో జరుగుతున్న వనమహోత్సవంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. జిల్లాలో అన్ని వసతులతో కూడిన అద్భుతమైన పార్కును రూపొందించాలని అటవీ శాఖ అధికారులను కోరారు. జిల్లా ఎస్పీ శభరీష్ మాట్లాడుతూ ఈ సంవత్సరంలో వేసవికాలంలో ఉష్ణోగ్రతలు గరిష్ట స్థాయిలో నమోదయాయని, ఉష్ణోగ్రతలు తగ్గించడానికి అడువుల పెంపకం ఒకటే మార్గమని అన్నారు. ప్రతి ఒక్కరూ అడవుల సంరక్షణను బాధ్యతగా తీసుకోవాలని సూచించారు. సీసీఎఫ్ ప్రభాకర్ ఐఎఫ్ఎస్ మాట్లాడుతూ అడవులను నరికిన, ఆక్రమించడానికి ప్రయత్నించిన వారిపై కఠిన చర్యలు తప్పవని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా అడవుల సంరక్షణకు పాటుపడాలని కోరారు.అనంతరం జిల్లాలో వనమహోత్సవం సందర్భంగా నిర్వహించిన వ్యాస రచన పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు ప్రశంసాపత్రాలను, షీల్డ్‌లను మంత్రి అందచేశారు. ఈ కార్యక్రమంలో ఓఎస్‌డి మహేష్ బిగీతే, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ, డీఎఫ్ఓ రాహుల్‌కిషన్‌జాదవ్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలి

ప్రజా పాలనలో అక్రమ అరెస్టులు సరికాదు

నవతెలంగాణ-ములుగు

65 సంవత్సరాల పైబడిన అంగన్వాడీ టీచర్లుకు రూ.2లక్షలు, హెల్పర్ కు లక్ష రూపాయలు, జీతంలో సగం పెన్షన్ చెల్లించాలని డిమాండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు సోమవారం నాటికి పదో రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యేల ఇండ్ల ముందు ధర్నా చేయాలని సీఐటీయూ రాష్ట్ర వ్యాప్తంగా ఇచ్చిన పిలుపునివ్వడంతో మంత్రి క్యాంపు కార్యాలయంలో ధర్నా జరగకుండా పోలీసులు మందస్తుగా అంగన్‌వాడీలను ముందస్తుగా అరెస్టు చేశారు. సిఐటియూ జిల్లా కార్యదర్శి రాజేందర్‌ను రాత్రికి రాత్రే అరెస్టు చేయాలని ప్రయత్నించగా రాజేందర్ మంత్రికి ఫోన్ చేసి మాట్లాడారు. ఉదయం అంగన్‌వాడీలతో కలిసి రాజేందర్ వెళ్లి సీతక్కకు వినతిపత్రం అందజేశారు. కొత్త జీవో వచ్చే వరకు ఎవరిని రిటైర్మెంట్ చేయొద్దని ప్రిన్సిపల్ సెక్రటరీతో మాట్లాడతానని సీతక్క చెప్పారు. ఆ తర్వాత జిల్లా వ్యాప్తంగా అరెస్ట్ కాకుండా ఉన్న ఇతర అంగన్వాడీలు సుమారు 200 మంది ములుగు కలెక్టర్ ఆఫీస్ ముందు టెంట్ కింద రిలే నిరాహార దీక్షల్లో పాల్గొన్నారు. అంగన్‌వాడీలు హన్మకొండకు వెళ్లి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు కూడా కలిసి వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్, అంగన్‌వాడీ యూనియన్ నాయకులు సరోజన, సమ్మక్క, పద్మ రాణి, ధనలక్ష్మీ, రేణుక, సరిత, ప్రేమకుమారి, మోక్ష, పార్వతి, జమున, వెంకటరమణ, నర్సమ్మ రత్న కుమారి, విజయలక్ష్మి, సుశాంతల, రమాదేవి, రాజమ్మ, లక్ష్మి పాల్గొన్నారు.



వరదల సమయంలో అప్రమత్తంగా ఉండాలి

అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి శ్రీజ

నవతెలంగాణ-ములుగు

వరదల సమయంలో అందరూ అప్రమత్తంగా ఉండాలని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి. శ్రీజ తెలిపారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి. శ్రీజ, అదనపు కలెక్టర్ రెవెన్యూ సీహెచ్ మహేందర్‌జీతో కలిసి వరదలపై ఎన్‌డిఆర్ఎఫ్ బందం, సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వరదల సమయంలో అందరూ అప్రమత్తంగా ఉండాలని ఎన్డిఆర్ఎఫ్ బందాలు సూచించిన జాగ్రత్తలు నియమాలు నిబంధనలు తప్పకుండా పాటించాలని సూచించారు. వరదల నేపథ్యంలో లోతట్టు ప్రాంతాలలో బోట్స్, లైఫ్ జాకెట్స్ సిద్ధంగా చేశామని అధికారులు అందుబాటులో ఉండాలని, వైద్య సిబ్బంది పాము కాటుకు యాంటీవినం అందుబాటులో ఉంచుకోవాలని, స్థానికంగా ఉండే ఆశ వర్కర్లకు వెస్ట్ మేనేజ్మెంట్‌పై అవగాహన కల్పించాలని వైద్యాధికారులను ఆదేశించారు. సమావేశంలో ఎన్‌డిఆర్ఎఫ్ బందం ప్రతినిధి (ఐఎన్ఎస్‌పి) భూపెంద్ర కుమార్ మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపీఓలు, ఎంపీడీవోలు, తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థినులకు రీయూజబుల్ సానిటరీ ప్యాడ్ల పంపిణీ

-చీర్స్ ఫౌండేషన్ చెర్మెన్ బత్తిని అశోక్

నవతెలంగాణ-ఖానాపురం

మండలంలోని బుధరావుపేట గ్రామంలోని ఆదర్శ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థినిలకు రీయూజబుల్ సానిటరీ ప్యాడ్లు సోమవారం పంపిణీ చేసినట్లు చీర్స్ ఫౌండేషన్ చెర్మెన్ బత్తిని అశోక్ కుమార్ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ.. కళాశాలలో చదువుకుంటున్న సుమారు 150మంది విద్యార్థినిలకు ప్యాడ్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఇతర ప్యాడ్ల వలన మహిళలలో చర్మవ్యాధులు, ఇతర వ్యాధులు సోకే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. చీర్స్ ఫౌండేషన్ వారు పంపిణీ చేసిన రీయూజబుల్ ప్యాడ్లు మహిళలకి ఎంతగానో ఉపయోగ పడతాయని, వాటిని పలుసార్లు వినియో గించడానికి అనుకూలంగా ఉంటాయని తెలిపారు. అనంతరం ధర్మరావుపేట గ్రామంలో దూర ప్రాంతాల నుండి పాఠశాలలకు వెళ్లి చదువుకునే విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ చేసినట్లు వారు చెప్పారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ పెరు మాండ్ల సదాకర్,అధ్యాపక బందం, తెలంగాణరాష్ట్ర యూత్ కాంగ్రెస్ జాయింట్ సెక్రటరీ మోడెం ఎల్లాగౌడ్, ఖానాపూర్ మండల్ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ పల్వ ప్రశాంత్, బుధరావుపేట యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ మొలకల మురళి, వైస్ ప్రెసిడెంట్ మహమ్మద్ నజీర్, నాయకులు షేక్ సర్దార్ తదితరులు పాల్గొన్నారు.



అదనపు గదుల నిర్మాణం కోసం రూ.10లక్షలు నిధుల కేటాయింపు

కలెక్టర్‌కు అభినందనలు

నవతెలంగాణ-వెంకటాపురం

నూతనంగా ఏర్పడ్డ జూనియర్ కళాశాలలో విద్యార్థుల వసతుల కొరకు కళాశాల ప్రాంగణంలో అభివద్ధి కొరకు సోమవారం పూర్వ విద్యార్థులు, గ్రామ ప్రజలు, కళాశాల బోధకులు, అఖిలపక్షం నేతలు సమావేశం జరిగింది. సోమవారం జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన అఖిలపక్ష సమా వేశంలో.. ఇంచార్జి ప్రిన్సిపాల్ కె విజయ కుమార్ కలెక్టర్ అందించిన ఆర్థిక సాయం గురించిన ప్రకటన చేశారు. శాశ్వత భవనాల నిర్మాణం కోసం మండలంలోని అనువైన భూమిని కూడా పరిశీలించి సంబంధిత వివరాలనుపై అధికారులకు అందజేయాలని అఖిలపక్ష సమావేశంలో ఆయన అభ్యర్థించారు.ఈ సమావేశంలో మండలంలోని వివిధ పార్టీలకు చెందిన ప్రతినిధులు పాల్గొని నూతన కళాశాలకు తమ వంతు సహాయ సహకారాలు ఎప్పుడూ అందిస్తామని అన్నారు. విద్యార్థులకు తక్షణ అవసరాలైన బెంచీల ఏర్పాటు కోసం, కాంగ్రెస్ 20వేలు, సిపిఎం 10, వేలు రూపాయలు ఆర్థిక సహాయం అందించనున్నట్టు ప్రకటించారు. 1977-78 పదవ తరగతి పూర్వ విద్యార్థుల పక్షాన చిట్టెం టాకయ్య 20వేల రూపాయలు అందించినట్టు సభాముఖంగా ప్రకటించారు. కార్యక్రమంలో.. కళాశాల అకాడమిక్ ఇంచార్జ్ డా: అమ్మిన శ్రీనివాసరాజు, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. వి. వి.సత్యనారాయణ, వివిధ పార్టీలకు చెందిన ప్రతినిధులు సయ్యద్ హుస్సేన్, చిడెం మోహన్ రావు, తోట మల్లికార్జునరావు, జ్ఞానం వాసు, కుమ్మరి శ్రీను, వేల్పూరి లక్ష్మీనారాయణ, ఎ. రఘు రామ్, చిడెం శివ, పూర్వ విద్యార్థుల కన్వీనర్ పొన్నాడ వెంకట రామకష్ణ, కొండూరు ప్రసాద్, బొల్లె సునీల్ చల్లూరి గోపాల్, ఉపన్యాసకులు పి. వి. రామకష్ణ, బొల్లె శ్రీనివాస్, జి శ్రీనయ్య, నం సింగరావు,ఆదిలక్ష్మి, సంధ్య ,రాజు, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

ములుగు జిల్లా కలెక్టర్‌కు అభినందనలు

నూతన జూనియర్ కళాశాలలో అసంపూర్తిగా ఉన్న తరగతుల నిర్మాణం, కళాశాల అభివద్ధికి రూ.10 లక్షలు కేటాయించిన ములుగు జిల్లా కలెక్టర్ టి. యస్. దివాకర 10 లక్షల రూపాయలు కేటాయించటం పట్ల రాజకీయ పార్టీల నాయకులు హర్షం వ్యక్తపరిచారు.




గుడిసెవాసులకు పట్టాలు, ఇందిరమ్మ ఇళ్లు నిర్మించివ్వాలి

దళిత రత్న జిల్లా చైర్మన్, అంబేద్కర్ భవన్, విగ్రహ నిర్మాణ సమితి అధ్యక్షులు నెమలి నరసయ్య మాదిగ

కలెక్టరేట్‌ను ముట్టడించిన ఇంచర్ల అంబేద్కర్‌నగర్ వాసులు

నవతెలంగాణ-ములుగు

ఇంచర్ల అంబేద్కర్‌నగర్ గుడిసెలకు పట్టాలతో ఇందిరమ్మ ఇళ్లు నిర్మింపజేయాలని మహాజన గుడిసెవాసుల సంఘం ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్‌ను ముట్టడించారు. ములుగు జిల్లా కలెక్టరేట్ ముందు ఇంచర్ల శివారులో అంబేద్కర్ నగర్ గుడిశవాసులు గత పదేండ్లుగా నివాసం ఉంటున్న తమకు ఎలాంటి ఆధారం లేక సొంత గ్రామాలలో ఇండ్ల స్థలాలు లేక అంబేద్కర్ నగర్ లో గుడిసెలు వేసుకుని బతుకుతున్నామని గుడిసె వాసులు ఆరోపించారు. తమకు శాశ్వత పట్టాలు ఇస్తూ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు నిర్మించి నిర్మించాలని డిమాండ్ చేశారు. అనంతరం అంబేద్కర్ భవన్ విగ్రహ నిర్మాణ సమితి జిల్లా చైర్మన్ నెమలి నర్సయ్యమాదిగ,సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి జంపాల రవీందర్ మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఎన్నికల మేనిఫెస్టో సాక్షిగా ఇల్లు లేని ప్రతి పేదవారికి ప్రభుత్వమే ఇంటి స్థలం కేటాయిస్తూ ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం చేసి ఇస్తామన్న హామీని నిలబెట్టుకోవాలని కోరారు. కార్యక్రమంలో స్థానిక మాజీ సర్పంచ్ మోరే రాజయ్య ముదిరాజ్, ఎంసీపీఐ పార్టీ జిల్లా కార్యదర్శి గుండె బోయిన చంద్రయ్య, మహాజన సోషలిస్టు పార్టీ రాష్ట్ర నాయకులు వావిలాల స్వామి మాదిగ, అంబేద్కర్ భవన్ విగ్రహ, నిర్మాణ సమితి జిల్లా కోఆర్డినేటర్ జన్ను సుధాకర్ మాదిగ, మహాజన గుడిషవాసుల సంఘం అంబేద్కర్ నగర్ కమిటీ ఇన్చార్జి దండేబోయిన కుమార్ యాదవ్, జాడి మల్లీశ్వరినేతకానీ మహ్మద్ సర్వర్, గాదె రవిమహాజన్ నల్లా జాషువ మహాజన్ గోమాసు సావిత్రి,నేతకాని మాకుల రజితనాయక పోడ్, తప్పెట్ల అంకూస్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.



ఇదీ రోడ్డా...బురద గుంటా?

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని కల్లెడలో ఆకేరు వాగు పక్కన గంగా మాత, కంఠమహేశ్వర, కల్లెడ నర్సరీ వెళ్లే దారి పరిస్థితి మరీ అధ్వాన్నంగా తయారైంది. చిరుజల్లులు పడితేనే ఈ దారి ఇంత బురద గుంటగా మారిందంటే, ఇక ముందు విస్తారంగా వర్షాలు కురిస్తే ఎలా ఉంటుందో మరీ. రోడ్డు బురదమయంగా మారడంతో స్థానికులు, రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ రోడ్డును పట్టించుకునే నాధుడే లేడా రైతులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయ పొలాలకు రైతులు ఎరువుల బస్తాలు, తీసుకెళ్లాలన్నా మహిళా కూలీలు పనులకు వెళ్లాలన్నా..బురద రోడ్డుపై సర్కాస్ ఫీట్లు చేయాల్సిందేనని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ద్విచక్ర వాహనాలు వెళ్లలేని పరిస్థితి నెలకొందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రోడ్డు మరమ్మతులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.



మద్దతు ధరలకు చట్టబద్ధత కల్పించాలి

- రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్

నవతెలంగాణ-కాశిబుగ్గ

వ్యవసాయ ఉత్పత్తుల మద్దతు ధరలకు చట్టబద్ధత కల్పించాలని తెలంగాణ రైతు సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు సోమిడి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. సోమవారం నగరంలోని అబ్బని కుంట రైతు భవన్‌లో జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో సంఘ నిర్మాణ ప్రచార కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సోమిడి శ్రీనివాస్ మాట్లాడుతూ నేటికీ ప్రత్యక్షంగా పరోక్షంగా 75శాతం మందికి ఉపాధినిస్తున్న వ్యవసాయరంగం తీవ్ర సంక్షోభంలోకి నెట్టివేయబడిందన్నారు. మారుతున్న సాంకేతిక పరిస్థితులకు అనుగుణంగా వ్యవసాయ రంగాన్ని అభివద్ధి చేయడంలో ప్రభుత్వాలు ప్రణాళిక బద్ధంగా నిర్మాణాత్మకంగా పనిచేయడంలో చిత్తశుద్ధి చూపకపోవడంతో వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు నష్టాలతో మూతపడ్డాయని, తద్వారా కార్మికులు ఉద్యోగులు నిరుద్యోగులుగా మారారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు రైతాంగానికి అరాకొర సదుపాయాల పేరుతో నగదు సహకారాలు అందిస్తూ వ్యవసాయాన్ని నెట్టుకు వచ్చేలా చూస్తున్నారు. కానీ శాశ్వత పరిష్కారం దిశగా ఆలోచించకపోవడం దురదష్టకరమన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యవసాయ రంగాన్ని లాభసాటిగా మార్చాలని చిత్తశుద్ధి ఉంటే మద్దతు ధరను చట్టబద్ధత చేయాలని, వ్యవసాయ రంగానికి జాతీయ ఉపాధి హామీ పథకం వర్తింపచేయాలని, రైతుల పంటను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని, వ్యవసాయ కుటుంబాలకు ఉచిత విద్య వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఓదెల రాజయ్య కోశాధికారి సిరుల రవీందర్ ఉపాధ్యక్షుడు అంశాల్ రెడ్డి జిల్లా కమిటీ సభ్యులు రవీందర్, సాంబయ్య, బుల్లయ్య, రాజమౌళి, పైడి, అబ్బయ్య, బుచ్చిరెడ్డి పాల్గొన్నారు.



డ్రగ్స్‌తో జీవితాలు నాశనం చేసుకోవద్దు

సీసీ కెమెరాలు ఏర్పాటుతో నేరాల కట్టడి


తాడ్వాయి ఎస్సై శ్రీకాంత్ రెడ్డి

నవతెలంగాణ-తాడ్వాయి

డ్రగ్స్ బారిన పడి జీవితాలను నాశనం చేసుకోరాదని తాడ్వాయి ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి సూచించారు. సోమవారం మండల కేంద్రంలోనిపోలీస్ స్టేషన్లో ప్రెస్‌మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ డ్రగ్స్ బారిన పడి ఎంతోమంది జీవితాలు దుర్భరమయ్యాయి అని, యువత వ్యసనాలకు బానిసలుగా కావొద్దన్నారు.

సీసీ కెమెరాలు ఏర్పాటుతో నేరాల కట్టడి

నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని ఎస్సై పేర్కొన్నారు. జిల్లాలోనే తాడ్వాయి మండలం నేరాలు లేని, మత్తు మందు లేని ఆదర్శ మండలంగా ఎదగాలని ఆకాంక్షించారు.



విద్యార్థిని సన్మానించిన మంత్రి సీతక్క

నవతెలంగాణ-తాడ్వాయి

గేట్ పరీక్షలో ఆల్ ఇండియా 104ర్యాంకు సాధించిన తాడ్వాయి మండలం నార్లాపూర్ గ్రామానికి చెందిన సంకే పల్లవిని పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ శాలువాతో సత్కరించి ల్యాప్‌టాప్ అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థి పల్లవి మాట్లాడుతూ మంత్రి, కలెక్టర్‌తో ఈ రోజు వేదికపై నిలబడి సన్మానం పొందడం సంతోషంగా ఉందన్నారు.



ప్రైవేట్ పాఠశాల యాజామాన్యాలపై చర్యలు తీసుకోవాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యుడు కోగిల బాబు

నవతెలంగాణ-గోవిందరావుపేట

ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ ములుగు జిల్లా కమిటీ సభ్యులు కోకిల బాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండ'లంలోని పసర గ్రామంలో బాబు మీడియాతో మాట్లాడారు. ప్రైవేటు పాఠశాల యజమాన్యాలు, ప్రైవేటు బుక్స్ స్టాల్ యాజమాన్యాలు కుమ్మక్కై విద్యార్థుల తల్లిదండ్రులపై పెను భారం మోపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యాశాఖ ఉన్నతాధికారులు స్పందించి పాఠశాల యజమాన్యాలపై, బుక్‌స్టాల్ యజమానులపై చర్యలు తీసుకోవాలని కోరారు. పుస్తక విక్రయశాలల్లో అధికారులు తనిఖీలు చేయాలని, లేకుంటే ఎస్ ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హనుమకొండ
మంగళవారం జులై 16, 2024 www.navatelangana.com

గుడిసెల జోలికి వస్తే ఊరుకునేది లేదు

- సీపీఎం జిల్లా నాయకులు కారు ఉపేందర్
- మాయమైన చెరువులు, కుంటలను వెలికితీయాలి



నవతెలంగాణ-హసుమకొండ చౌరస్తా

పేదలు వేసుకున్న గుడిసెల జోలికివస్తే ఊరుకునేది లేదని సీపీఎం జిల్లా నాయకులు కారు ఉపేందర్, మంద మల్లేశంలు హెచ్చరించారు. సోమవారం వారు విలేకరులతో మాట్లాడుతూ కొత్తగా ఎన్నికైన కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలను పట్టించుకుంటుందనే ఆశతో ఎదురు చూస్తే ఆచరణలో పేదలకు వ్యతిరేక ప్రభుత్వమనేది పేదలకు జారీచేసిన నోటీసుల ద్వారా రుజువైందన్నారు. వరంగల్ నగర పరిధిలో అనేక చెరువులు, కుంటలు మాయమయ్యాయని, ప్రైవేటు భూ కబ్జాదారులు ఆక్రమించి అమ్ముకొని ఇల్లుకట్టిస్తే వారి జోలికి పోనీ ప్రభుత్వం పేదలు గుడిసెలు వేసుకున్న స్థలాలు మాత్రం ఖాళీ చేయించాలని అవి చెరువులు, కుంటలు అని రేపు రాబోయే కాలంలో నీటి రిజర్వాయర్లుగా వాటిని చేస్తామని చెబుతూ నోటీసులు ఇవ్వడం హాస్యాస్పదమన్నారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ప్రైవేట్ కబ్జాదారుల ఆక్రమించిన అనేక కుంటలు మాయమైపోయిన వాటిని బయటకు తీయాలి అప్పుడే వారి యొక్క నీతి నిజాయితీని నిరూపించుకుంటారా పేద ప్రజలు గ్రామీణ ప్రాంతంలో ఉపాధిని కోల్పోయి నగరాలకు వలస వచ్చి ప్రభుత్వ భూముల గుడిసెలు వేసుకుంటే మాత్రం వారిని తరిమికొట్టాలని చూస్తున్న ప్రభుత్వాన్ని మాత్రం తరిమికొట్టే రోజులు దగ్గర పడుతున్నాయని హెచ్చరించారు.

నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్యేలు వారి పదవులను కాపాడుకునే ప్రక్రియలో గుడిసెవాసులకు అండగా నిలబడాలని ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు. వివిధ ప్రాంతాల్లో గుడిసెవాసులకు ఇచ్చిన నోటీసులను వెనక్కి తీసుకొని వెంటనే 58 జీవో ప్రకారం ఇళ్ల పట్టాలిచే కార్యక్రమాన్ని ప్రారంభించాలని స్థానిక ఎమ్మెల్యేలు, ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఇది ప్రజా ప్రభుత్వం అని నిజంగానే వాళ్లు నిరూపించుకోదలుచుకుంటే పేదప్రజలకు అండగా నిలిచి రేషన్ కార్డులు, ఐదు డిమాండ్‌లను నెరవేర్చి ఇది ప్రజా ప్రభుత్వం నిరూపించుకోవాల్సిన అవసరంఎంతైనా ఉందన్నారు. గుడిసె వాసులకు ఇచ్చిన నోటీసులు వెనక్కి తీసుకోకుంటే ఆందోళన పోరాటాలు చేస్తామని వారు హెచ్చరించారు.

అక్రమ ఇంటి నిర్మాణం కూల్చివేత



నవతెలంగాణ-పరకాల

పట్టణంలోని హుజూరాబాద్ రోడ్ శ్రీనివాస కాలనీలో దామరచెరువు మత్తడి కాలువ నాలపై అక్రమంగా నిర్మించిన ఇంటి నిర్మాణాన్ని సోమవారం ఉదయం 6 గంటలకు మున్సిపల్ శాఖ రెవిన్యూ శాఖ అధికారుల ఆధ్వర్యంలో కూల్చివేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ నరసింహ మాట్లాడు తూ నాలాపై అక్రమంగా ఇల్లు కట్టడంతో అడ్డుగా ఉన్న ఇంటిని ఏడు ఫీట్ల మార్కింగ్‌తో ఇంటిని కూల్చి వేసినట్టు తెలిపారు. ఈ కూల్చివేతకు ఇరిగేషన్ , రెవెన్యూ, పోలీస్‌శాఖ అధికారులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

అప్పుల బాధతో యువకుడు ఆత్మహత్య



నవతెలంగాణ-శాయంపేట

వ్యవసాయ సాగుకు పెట్టిన పెట్టుబడి రాక, ట్రాక్టర్ కొనుగోలుకు తెచ్చిన అప్పు తీర్చలేక మనస్థాపం చెందిన యువకుడు ఇంట్లో దూలానికి ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన సోమవారం ఉదయం వెలుగు చూసినట్లు ఎస్సై సిహెచ్.ప్రమోద్ కుమార్ తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం మండలంలోని పెద్దకొడపాకకు చెందిన కారంగుల శంకర్ (38) వ్యవసాయసాగుకు పెట్టుబడికోసం, ట్రాక్టర్ కొనుగోలు, చికెన్‌షాప్ పెట్టడంకోసం అప్పు చేసాడు. తెచ్చిన అప్పులుతీర్చలేక భార్య లలితతో చెబుతూ తరచూబాధపడుతూ ఉండేవాడని తెలిపారు. ఈ క్రమంలో ఆదివారంరాత్రి 10 గంటలకు కుటుంబ సభ్యులందరూ కలిసి భోజనం చేసి పడుకున్నారు. సోమవారం ఉదయం భార్య కారంగుల లలిత సుమారు 4.30 గంటల సమయంలో లేచి చూసేసరికి ఇంట్లో పైకప్పు దూలానికి శంకర్ లుంగీతో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుని శవమై కనిపించినట్లు తెలిపారు. శంకర్ భార్య లలిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ప్రమోద్ కుమార్ తెలిపారు. మృతుడికి మానసిక వికలాంగురాలైన కుమార్తె, కుమారుడు ఉన్నారు.

ఉచితంగా ఎఫ్ఎ రికార్డు బుక్కుల పంపిణీ



నవతెలంగాణ-వేలేరు

మండల కేంద్రంలోని జెడ్పీ హెచ్ఎస్‌లో మాడిశెట్టి సంపత్ కుమార్ సోమలక్ష్మి దంపతులు రూ.40వేల విలువైన ఫార్మేటివ్ అసెస్మెంట్ రికార్డ్ నోట్ పుస్తకాలను విద్యార్థులకు సోమవారం ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హెచ్ఎం రాజన్న మాట్లాడుతూ మాడిశెట్టి సంపత్‌కుమార్ దంపతులు 2009వ సంవత్సరం నుండి ఉచితంగా నోట్ పుస్తకాలను అందజేస్తుండడం వారి సేవానిరతికి నిదర్శనమన్నారు. అనంతరం మాడిశెట్టి సంపత్ కుమార్‌ను పాఠశాల సిబ్బందితో కలిసి హెచ్ఎం రాజన్న శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా సంపత్‌కుమార్ మాట్లాడుతూ పేదవిద్యార్థులు చదువులో రాణించాలనే దక్పథంతో తన వంతు సహాయంగా 14 ఏళ్లుగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచితంగా నోట్ పుస్తకాలు అందజేస్తున్నన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, సిఆర్‌పి మొగిలిచర్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

భట్టి విక్రమార్కను కలిసిన టీఎన్జీవోస్



నవతెలంగాణ-సుబేదారి

ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను హనుమ కొండ కలెక్టరేట్‌లో పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లా టిఎన్జీవోస్ యూనియన్ అధ్యక్షులు ఆకుల రాజేందర్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం, జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా ఆకుల రాజేందర్ ఉద్యోగుల సమస్యలను ఉపముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లగా సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బైరి సోమయ్య, కోశాధికారి పనికెల రాజేష్, కత్తి రమేష్, పృథ్వీ తదితరులు పాల్గొన్నారు.

వాలీబాల్ పోటీల్లో శ్రీహర్ష స్కూల్‌కు ప్రథమ స్థానం



నవతెలంగాణ-దామెర

ఉమ్మడి వరంగల్ జిల్లా రూరల్ గేమ్స్‌ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో కాశుబుగ్గ వరంగల్ ఓసీటీలో నిర్వహించిన జిల్లాస్థాయి ఆటల పోటీల్లో దామెరలోని శ్రీహర్ష పాఠశాల విద్యార్థులు అండర్-14, అండర్-17 బాలుర విభాగంలో జిల్లా ప్రథమ స్థానం కైవసం చేసుకున్నారు. ఈ నేపథ్యంలో పాఠశాల డైరెక్టర్స్ వెంకటరాజు, శివానంద్, ప్రిన్సిపాల్ శ్రీధర్, పీఈటి రవీందర్, సురేష్, రమేష్ ఉపాధ్యాయ బృందం వారిని అభినందించి సత్కరించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్స్ మాట్లాడుతూ మరెన్నో విజయాలు సాధించి పాఠశాలకు, జిల్లాకు, రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు.

సీజనల్ వ్యాధులు ప్రభలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి



నవతెలంగాణ-పరకాల

పట్టణంలోని మున్సిపల్ పరిధి లోని ఒకటో వార్డు ప్రజలు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వార్డ్ కౌన్సిలర్ మడికొండ సంపత్ కుమార్ అన్నారు. సోమవారం పట్టణంలోని ఒకటవ వార్డు పరిధిలోని సీఎస్ఐ, దుబాసి, ఒంటేరు గడ్డ కాలనీల్లో పర్యటించి మున్సిపాలి సిబ్బంది చేస్తున్న శానిటేషన్ పనులను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డు అభివృద్ధికి, సీజనల్‌వ్యాధులు ప్రభలకుండా కమిషనర్, చైర్‌పర్సన్లు సహకరించాలన్నారు.

వరద ఉధృతికి తెగిన తాత్కాలిక రోడ్డుతో ప్రయాణీకుల తిప్పలు



నవతెలంగాణ-నడికూడ

మండలంలోని కంఠాత్మకూర్ గ్రామ శివారులో ఉన్న నాలా మాటు వాగు బ్రిడ్జి కొత్తగా నిర్మాణంలో ఉన్నందున పరకాల నుండి హనుమకొండకు వెళ్లేందుకు తాత్కాలిక మట్టి రోడ్డును ఏర్పాటు చేశారు. ఆదివారం సాయంత్రం కురిసిన భారీ వర్షానికి వరద పెరిగి రోడ్డు కోతకు గురికావడంతో తహశీల్దార్ నాగరాజు ఆదేశాల మేరకు డిప్యూటీ తహసిల్దార్ ఆర్.సత్యనారాయణ, మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ లావుడియా హేమానాయక్ తెగిన రోడ్డును పరిశీలించారు. ఈ రోడ్డు నుండి ప్రయాణించే వాహనదారులు మరో మార్గం నుండి వెళ్లాలని, ఇటువైపు నుండి వెళ్లే ప్రయత్నం చేసి ప్రమాదాలకు గురికావద్దని సూచించారు. అనంతరం సిబ్బందితో రోడ్డుకిరువైపులా ప్రయాణికులు వెళ్లకుండా కంచ ఏర్పాటు చేశారు. రోడ్డు మరమ్మతుల అయ్యేంతవరకు ప్రయాణికులు సహకరించాలని కోరారు.

యువతపైనే దేశ భవిష్యత్తు : ఎంపీ కడియం కావ్య



నవతెలంగాణ-ధర్మసాగర్

దేశ భవిష్యత్తు యువతపైనే ఆధారపడి ఉంటుందని వరంగల్ ఎంపీ కడియం కావ్య అన్నారు. సోమవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కడియం ఫౌండేషన్ ఆధ్వర్యంలో కెరీర్ గైడెన్స్ ,ఆరోగ్య సంరక్షణ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.ప్రభుత్వ విద్యా సంస్థల వికాసమే ప్రథమ ప్రాధాన్యతగా పని చేస్తానని అన్నారు.చీకటి నుండి వెలుగులోకి రావడం కోసం ,సామాజిక భద్రత హెూదా పొందడంలో విద్య ముఖ్య సాధనమని అన్నారు.యంపి నిధుల నుండి ధర్మసాగర్ కళాశాల కోసం నా వంతు సహాయ సహకారాలతో ప్రత్యేక నిధులను కేటాయిస్తానని తెలిపారు.విద్యార్థుల ఉన్నత చదువుల కోసం తాను స్థాపించిన కడియం ఫౌండేషన్ ద్వారా చేయూత అందిస్తానని తెలిపారు.నిత్య అధ్యయనం,సమాజ గమన గమ్యాలను పరిశీలన విద్యార్థి జీవితంలో భాగమవ్వాలని సూచించారు.సమాజ వనరులతో చదువుతున్న విద్యార్థులు క్రమశిక్షణతో ఎదిగి సమాజానికి తిరిగి చెల్లించు వెలుగులో పని చేయాలని ఈ సందర్భంగా ఆమె కోరారు.ఈ సందర్భంగా లక్ష రూపాయలు విలువ గల నోట్ బుక్స్,హెల్త్ కిట్స్ విద్యార్థులకు పంపిణీ చేసారు.ఫౌండేషన్ ప్రతినిధి,కళాశాల ప్రిన్సిపాల్ అస్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యా వైద్య రంగాలలో మనకు కడియం శ్రీహరి కడియం కావ్య అండగా ఉంటారనే భరోసాతో విద్యార్థులు ఆకాశమే హద్దుగా ఎదగాలనే కాంక్షతో కషి చేయాలని కోరారు.భారత రాజకీయాలలో రాజ్యాంగ విలువలను కాపాడే ఆశాకిరణంగా దారి దీపంగా కావ్య ప్రస్థానం స్ఫూర్తిదాయకం అని కొనియాడారు. అనంతరం అమెరికా ప్రవాస భారతీయ విద్యార్థులు అదిత్రి కార్తీక్ లు విద్యార్థులకు అవగాహన తరగతులను నిర్వహించారు.సమాజానికి తిరిగి చెల్లించు వెలుగులో మాత భూమి పై మమకారంతో గ్రామీణ పాఠశాలల కళాశాల విద్యార్థులకు కెరీర్ పరంగా పలు అంశాల పై అవగాహన కల్పించిన అదిత్రి కార్తీక్ లను సత్కరించారు.అనంతరం కడియం కావ్యను కళాశాల బందం ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో సీఐ మహేందర్, యన్ యస్ యస్ అధికారి జ్యోతి ,అధ్యాపకులు కనకయ్య, కరుణాకర్, గణేష్, వెంకట్రాజ్యం, బాబురావు, ఉపాధ్యాయులు తులసి, సరస్వతి లతో పాటు 250 కు పైగా కళాశాల పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో సమగ్ర కులగణన చేసే వరకు పోరు ఆపేది లేదు

- జులై 18న హన్మకొండ లో కుల గణన సాధన యాత్ర సభ
- బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బైరి రవి కృష్ణ గౌడ్



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

రాష్ట్రంలో సమగ్ర కులగణన చేపట్టి బీసీ రిజర్వేషన్లను జనాభా దమాషా ప్రకారం పెంచేవరకు ఉద్యమాన్ని ఆపే ప్రసక్తే లేదని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బైరి రవికృష్ణగౌడ్ అన్నారు. సోమవారం హన్మకొండ ప్రెస్‌క్లబ్‌లో బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్‌గౌడ్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా బైరీ రవికృష్ణగౌడ్ మాట్లడుతూ కాంగ్రెస్ పార్టీ గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు కామారెడ్డిలో బీసీలకు తాము అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే సమగ్ర కులగణన చేపట్టి, స్థానిక సంస్థల ఎన్నికల్లో 42శాతంకు బీసీ రిజర్వేషన్లను పెంచుతామని స్పష్టమైన హామీనిచ్చిందని, ఇచ్చిన హామీని ఎన్నికల్లో ప్రకటించిన బీసీడిక్లరేషన్‌ను ప్రభుత్వానికి గుర్తు చేయడానికి, ప్రభుత్వంపైన నిరంతరం ఒత్తిడి పెంచడానికి, బీసీ డిక్లరేషన్ ప్రకటించిన కామారెడ్డి నుంచే బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్ నేతృత్వంలో బీసీకుల సంఘాల ఐకాస ఆధ్వర్యంలో సమగ్ర కులగణన సాధన యాత్రను నిర్వహిస్తున్నా మని, ఈ యాత్ర ఈనెల 14న కామారెడ్డి నుంచి ప్రారంభమై కరీంనగర్ వరకు రాష్ట్ర వ్యాప్తంగా 17 రోజుల పాటు ఉంటుందన్నారు. సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్‌గౌడ్ మాట్లాడుతూ ఈనెల 18న హన్మకొండ హంటర్ రోడ్ సత్యం కన్వెన్షన్ హాల్ లో సమగ్ర కులగణన సాధన యాత్ర సభ ఉంటుందని, ఈ సభకు ఉమ్మడి వరంగల్ జిల్లాలోని బీసీ కులస్తులందరూ, కులాల కతీతంగా, పార్టీలకతీతంగా ఏకమై సమగ్ర కులగణన సాధన యాత్ర సభలో అత్యధికంగా పాల్గొని, బీసీల ఐక్యతను చాటలని వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో బీసీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బచ్చు ఆనందం, దాడి మల్లయ్య యాదవ్, తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బోనగాని యాదగిరిగౌడ్, బీసీ సంక్షేమసంఘం రాష్ట్ర కార్యదర్శి తౌటం రవీందర్, బీసీ మహిళ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు తమ్మేల శోభరాణి, బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా నాయకులు కాసగాని అశోక్ గౌడ్, పంజాల మధు, డాక్టర్ ఒడితల రాము, అరేగంటి నాగరాజు, కురిమిళ్ల శ్రీనివాస్ గౌడ్, మారగోని రవి, తంగళ్లపల్లి రమేష్, పెరుమాండ్ల అనిల్, రాధిక, ప్రమోద, కాశెట్టి రాజేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

అవెన్యూ ప్లాంటేషన్ చెట్ల నరికివేత - పట్టించుకోని ప్రత్యేక అధికారి



నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని ప్రగతిసింగారం-నేరేడుపల్లి ప్రధాన రహదారిలోని అప్పయ్యపల్లి స్టేజి సమీపంలో ఉపాధి హామీ పథకంలో రోడ్డు కిరువైపులా నాటిన అవెన్యూ ప్లాంటేషన్ లో పెరిగిన పెద్ద చెట్లను గుర్తుతెలియని వ్యక్తులు నరికి వేశారు. ఏపుగా పెరిగిన 18 కానుగ మొక్కలను నరికి రోడ్డు పక్కన పడి వేసి ఉండడం సోమవారం 'నవతెలంగాణ' క్లిక్ మనిపించింది. గత ప్రభుత్వం కోట్లాది రూపాయల నిధులతో హరితహారం కార్యక్రమంలో మొక్కలపెంపకం చేపట్టగా, పెద్ద వృక్షాలుగా ఎదిగిన చెట్లను గుర్తుతెలియని వ్యక్తులు నరికి వేయడం ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసినట్లు అవుతుందని ప్రజలు చర్చించుకోవడం గమనార్హం. ఇప్పటికైనా గ్రామ ప్రత్యేకపాలన అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించి మొక్కల నరికి వేతను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు. మొక్కల నరికివేత విషయమై పంచాయతీ కార్యదర్శి కిరణ్‌ను వివరణ కోరగా చెట్ల నరికివేత విషయం తెలియదని, దీనిపై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.

డ్రగ్స్, గుడుంబా నిర్మూలనకు కృషి చేయాలి : ఆర్‌డీఓ



నవతెలంగాణ-పరకాల

డ్రగ్స్, గుడుంబా నిర్మూలనకై అధికారుల సమన్వయంతో ముందుకు సాగాలని ఆర్డిఓ నారాయణ అన్నారు. సోమవారం పట్టణంలోని స్థానిక ఆర్డిఓ కార్యాలయంలో రెవెన్యూ, ఎక్సైజ్, డివిజన్ పరిధిలోని పరకాల, శాయంపేట , ఆత్మకూర్, దామెర, నడికుడ, సంగెం, గీసుగొండతో పాటు వర్ధన్నపేట మండలాల్లోని రెవెన్యూ, పోలీస్, ఎలక్ట్రిసిటీ, పంచాయతీరాజ్, మున్సిపాలిటీ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో నారాయణ మాట్లాడుతూ ఈ నెల 12న ఎమ్మెల్యే రేవూరి పకాశ్ రెడ్డి నియోజకవర్గంలోని అన్ని మండలాల్లోని , గ్రామాల్లో అధికారుల సమన్వయంతో గుడుంబా, డ్రగ్స్ నిర్మూలనకై కృషి చే యాలని పిలుపుమేరకు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిస్తూ డ్రగ్స్, గుడుంబాను పూర్తిగా నిర్మూలించేందుకు అన్నిశాఖల అధికారుల సమన్వయం సహకారంతో తోడ్పాటు అందించాలన్నారు. మండలాలు, గ్రామాల వారీగా గుడుంబా తయారుచేసిన, అమ్మిన వారి జాబితాను తయారు చేయాలని అన్నారు. ఎవరైతే గుడుంబా తయారు చేసి అమ్ముతారో ఆ వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటూ ప్రభుత్వం నుండి ఎలాంటి పథకాలు అందించొద్దని వారిచే అంగీకార పత్రాలను తీసుకోవాలని అన్నారు. అంతేకాకుండా గుడుంబా తయారుచేసిన, అమ్మిన వారిపై కరెంటు సప్లై, వాటర్, పెన్షన్ ఇతర ప్రభుత్వ పథకాలు నిలిపివేయాలని అన్నారు. మళ్లీ గుడుంబా తయారుచేసిన ,అమ్మిన వాటి వ్యక్తుల పట్ల కఠినమైన నిఘాతో చర్యలు తీసుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఏసీపీ కిషోర్ కుమార్, ఎక్సైజ్ సీఐ తాతాజీ తోపాటు నియోజకవర్గంలోని నడికుడ, ఆత్మకూరు, శాయంపేట,దామెర,గీసుకొండ ,సంగెం తో పాటు వర్ధన్నపేట వివిధ శాఖల అధికారులు ,సిబ్బంది పాల్గొన్నారు.

కుడా చైర్మన్ కలిసిన కాంగ్రెస్ నాయకులు



నవతెలంగాణ-ఆత్మకూరు

వరంగల్ కుడా చైర్మన్‌గా ఇనగాల వెంకటరామిరెడ్డి పదవి బాధ్యతలు చేపట్టిన నేపథ్యంలో మండల కాంగ్రెస్ నేతలు కలిసారు. ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ బీసీ సెల్ జిల్లా కోఆర్డినేటర్ చిమ్మని దేవరాజు, మండలంలోని అక్కంపేట గ్రామానికి చెందిన రేగుల శివరాం, పెండ్లి రవీందర్ లు ఇనగాల ను వరంగల్ లోని కుడా కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

భూములు కోల్పోయిన రైతులకు న్యాయం చేస్తా

- పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి



నవతెలంగాణ-పరకాల

భూములు కోల్పోయిన రైతులకు అన్నివిధాలుగా ఆదుకొని న్యాయం చేస్తానని ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు .సోమవారం పట్టణంలోని స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రైతులు ,అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దామరచెరువు మత్తడి నిర్మాణ పనుల్లో భూములు కోల్పోయిన రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటామని , పట్టణంలోని మాదారం సర్వే నంబర్ 342 లో భూములు కోల్పోయిన రైతులకు రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులతో మాట్లాడి ప్రభుత్వ నుండి వచ్చే నష్టపరిహారాన్ని త్వరలో అందేలా కృషి చేస్తానని రైతులకు హామీ ఇచ్చారు. అదేవిధంగా ప్రభుత్వం చేపడుతున్న అభివద్ధి పనులకు సహకరించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకుఅండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ, ఇరిగేషన్ అధికారులతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పొంచి ఉన్న ప్రమాదం

పాఠశాల ప్రాంగణంలో ఒక వైపుకు ఒరిగిన 40 ఏళ్ల మర్రివృక్షం



నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని ప్రగతిసింగారంలోని ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాల ప్రాంగణంలోని 40 ఏళ్ల మర్రివక్షం ఒక వైపుకు ఒరిగి, పడిపోవడానికి సిద్ధంగా ఉంది. విద్యార్థులు చెట్టుకింద ఆడుకునే సమయంలో చెట్టు పడిపోతే విద్యార్థుల ప్రాణాలకు ప్రమాదం పొంచి ఉందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. మర్రి వృక్షం ఏపుగా పెరుగుతుండడంతో దానిఊడలను ఎప్పటికప్పుడు నరికివేయించారు. చెట్టు ఏపుగా ఎదిగిఊడలు, వేర్లు విస్తరించినట్లయితే పాఠశాల భవనానికి ప్రమాదం ఉందని ఊడలను కొట్టివేయించారు. చెట్టు పెద్దదిగా పెరిగిన ఊడలు లేకపోవడంతో బలమైన పునాది లేకుండా పోయింది. ఇటీవల కురిసిన వర్షాలకు మర్రిచెట్టు ఒక వైపుకు ఒరిగి కూలడానికి సిద్ధంగా ఉంది. ఇప్పటికైనా గ్రామ ప్రత్యేక పాలన అధికారి స్పందించి కూలడానికి సిద్ధంగా ఉన్న చెట్టును తొలగించేలా చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు వేడుకుంటున్నారు.

స్నేహితుడి కుటుంబానికి పూర్వ విద్యార్థుల చేయూత

నవతెలంగాణ-శాయంపేట

తమతో చదువుకున్న చిన్ననాటి మిత్రుడు అనారోగ్యంతో మరణించడంతో అతనితోపాటు చదువు కున్న పూర్వ విద్యార్థులు ఆర్థిక సహాయం అందించి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. శాయంపేటకు చెందిన శ్రీరామోజు పరమేశ్వర్ అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మరణించాడు. అతనితో 1999-2000లో పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు దహన సంస్కారాల కోసం రూ.10 వేల నగదు, రూ.6వేల విలువగల క్వింటాల్ బియ్యాన్ని అందించారు. సోమ వారం దశదినకర్మ రోజు పూర్వ విద్యార్థుల సందర్శించి ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో బాసాని శ్రావణ్, రంజిత్ కుమా ర్, కందగట్ల మహేష్, సంతోష్, గాజే రాజేందర్, మార్త సుమన్, నల్లెల్ల ఈ దేందర్, బొల్లెపల్లి సతీష్ పాల్గొన్నారు.

మాదిగల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేయాలి



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

రాష్ట్రంలోని మాదిగలను అభివృద్ధి వైపు నడిపించాల్సిన బాధ్యత కాంగ్రె స్ ప్రభుత్వానిదేనని మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు రేగుంట సునీల్ అన్నారు. హన్మకొండ జిల్లా కార్యాలయంలో సోమవారం నిర్వహించిన రాష్ట్ర స్థాయి సమావేశానికి ఆయన హాజరై మాట్లాడుతూ పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో మాదిగజాతి అవమానాలకు గురైందని ఆరోపించారు.మతతత్వ పార్టీకి మంద కృష్ణ మాదిగ మద్దత్తునిస్తే మాదిగ దండోరా కాంగ్రెస్ కు బాసటగా నిలిచిందన్నారు. ఎస్సీ వర్గీకరణకు కాంగ్రెస్ ప్రభుత్వం అఖిలపక్షంను ఢిల్లీకి తీసుకువెళ్లాలని, బీజేపీపై ఒత్తిడి తేవాలని విజ్ఞప్తి చేశారు. పార్లమెంట్ ఎన్నికలలో ఎస్సీలకు అన్యాయం జరిగిందని, నామినేట్ పదవులలో ఎస్సీలకు అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో లెదర్‌పార్క్ ప్రారంభించాలని, నిరుద్యోగ మాదిగ యువత కు నైపుణ్య శిక్షణ ఇవ్వాలని కోరారు. సంక్షేమ పథకాల్లో, విద్యా, వైద్యంలో వాటా ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎలుకటి జనార్ధన్, రవి, అందెల భవాని రెడ్డి, రోజారాణి, ప్రవీణ్ కుమార్, ప్రవీణ్ రాజేందర్, రమేష్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

వర్సిటీ ఆర్ట్స్ కళాశాల విద్యార్థి ఉత్తమ ప్రతిభ

నవతెలంగాణ-సుబేదారి

కేయూ క్యాంపస్ ఇటీవల డిగ్రీ పూర్తి చేసుకొని ప్రతిష్టాత్మకమైన హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో ఎంఎస్సీ మ్యాథమెటిక్స్ లో సీటు సాధించిన ఆర్ట్స్ కళాశాల విద్యార్థి ఏ .అనిల్ ను యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల గణిత విభాగ అధ్యాపకులు, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ రమేష్ అభినందించారు. మహబూబాద్ జిల్లా వేమునూర్ గ్రామానికి చెందిన విద్యార్థి అనిల్ యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో తెలుగు మీడియంలో చదువుతూ సెంట్రల్ యూనివర్సిటీ పీజీ ఎంట్రన్స్ లో మంచి మార్కులు సాధించి సీటు సాధించడం పట్ల గణిత విభాగ అధ్యాపకులు డాక్టర్ టీ నాగయ్య డాక్టర్ అంజన్ రావు డాక్టర్ శ్రీ లక్ష్మి విద్యార్థిని అభినందించారు. ఈ కార్యక్రమంలో కాకతీయ విశ్వవిద్యాలయ పాలకమండలి సభ్యులు డాక్టర్ చిర్రా రాజు గౌడ్, విద్యార్థులు , మణికంఠ, రాఘవేంద్ర, సాయి కిరణ్, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
జయశంకర్ భూపాలపల్లి
మంగళవారం జులై 16, 2024
www.navatelangana.com

నిజాలు మాట్లాడితే ఉలుకెందుకు

కాంగ్రెస్ పార్టీ యూత్ మండల అధ్యక్షుడు గడ్డం క్రాంతి



నవతెలంగాణ-మల్హర్‌రావు

నిజాలు మాట్లాడితే బీఆర్ఎస్ నాయకులకు ఉలుకెందుకని కాంగ్రెస్ పార్టీ యూత్ మండల అధ్యక్షుడు గడ్డం క్రాంతి అన్నారు. సోమవారం మండల కేంద్రమైన తాడిచెర్లలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ అక్రమాలపై మాట్లాడితే బీఆర్ఎస్ నాయకులు చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. పుట్ట మధు ఎమ్మెల్యేగా కొనసాగిన కాలంలో మంథని నియోజకవర్గంలో చేసిన అరాచకాలు, అక్రమాలు, అక్రమ సంపాదన నిజం కాదా అని ప్రశ్నించారు. దమ్ముంటే బహిరంగ చర్చకు సిద్ధమేనా అని సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ డివిజన్ నాయకుడు మండల రాహుల్, శనిగల శ్రావణ్, తదితరులు పాల్గొన్నారు.

హద్దులు చూపాలని తహసీల్దార్‌కు వినతి



నవతెలంగాణ-మహదేవపూర్

మండలంలోని కాళేశ్వరంలోని 119/1 సర్వే నెంబర్‌లో వర్కింగ్ జర్నలిస్టులకు ఇచ్చిన భూమిని సర్వే చేసి హద్దులు చూపాలని కాళేశ్వరం ప్రెస్ క్లబ్ సభ్యులు వెంకటేష్, దీన్ కోరారు. సోమవారం స్థానిక తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేసి ఆయన మాట్లాడారు. కాళే శ్వరంలోని 12 మంది వర్కింగ్ జర్నలిస్టులకు ఒక్కొక్కరికి 121 గజాలు ఇంటి స్థలాన్ని కేటాయించి పట్టాలు ఇచ్చినట్టు చెప్పారు. కాళేశ్వరంలోని 119/1 సర్వేనెంబర్‌లోని ప్రభుత్వ భూమిని తమకు కేటాయించగా, అటవీ శాఖ అధికారులు అడ్డుకొని, అది రిజర్వు ఫారెస్ట్ భూమి అని ఇ బ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. తమకు పట్టాలు ఇచ్చిన స్థలాన్ని రెవెన్యూ, ఫారెస్ట్ అధికారులతో కలిసి సర్వే చేసి హద్దులు చూపాలని కోరారు.

మాజీ జెడ్పీ చైర్మెన్‌కు ఆత్మీయ సన్మానం



నవతెలంగాణ-మహదేవపూర్

ఇటీవల పదవీ కాలం పూర్తి చేసుకున్న పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్‌ను సోమవారం మంథని పట్టణంలోని రాజ గృహలో బీఆర్ఎస్ మహదేవపూర్ మండలం అన్నారం గ్రామ నాయకులు, కార్యకర్తలు మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మంచినీళ్ల శ్రీనివాస్, రత్నం మొండయ్య మల్లారెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మున్నూరుకాపు సంఘం గ్రామ కమిటీ ఎన్నిక



నవతెలంగాణ-గణపురం

మండలంలోని ధర్మరావుపేట గ్రామ మున్నూరు కాపు సంఘం నూతన కమిటీ ఎన్నిక సోమవారం జరిగింది. మున్నూరు కాపు సంఘం జిల్లా నాయకులు మండల నాయకులు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించి నూతన కమిటీని ప్రకటించారు. కమిటీ నూతన అధ్యక్షుడిగా కటకం రాజు, ఉపాధ్యక్షుడిగా బాపని రాజయ్య ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ తమపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించినందుకు సంఘం బలోపేతానికి కృషి చేస్తామని అన్నారు. తమ ఎన్నికకు సహకరించిన ధర్మరావుపేట మున్నూరు కాపు నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

'సివిల్ రైట్స్ డే తప్పనిసరిగా నిర్వహించాలి'



నవతెలంగాణ-మహదేవపూర్

మండలంలో ఉన్న అన్ని గ్రామాల్లో సివిల్ రైట్స్ డేను తప్పనిసరిగా నిర్వహించాలని అంబేద్కర్ యువజన సంఘం నాయకులు కోరారు. సోమవారం స్థానిక తహసీల్దార్ రాథోడ్‌కు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ... ప్రతి నెల అన్ని గ్రామాలలో సంబంధిత అధికారులతో సివిల్ రైట్స్ డే నిర్వహించాలని కోరారు. దళిత, అణగారిన ప్రజల ప్రతమిక హక్కులు మరియు ఎస్సీ ఎస్టీ బలహీన వర్గాల ప్రజలు ఎదురుకునే ప్రధాన సమస్యలు మరియి బలహీన వర్గాల ప్రజలకు రావలసిన ప్రభుత్వ పథకాలు అన్నీ వర్గాల ప్రజకు సకలములో అందే విధముగా సంబదిత ప్రభుత్వ అధికారులు కషిచేయ్యాలని అల్ ఇండియా అంబేత్కర్ యువజన సంఘము మహాదేవపూర్ మండల శాఖ ఆధ్వర్యంలో మెమోరాండం ఇవ్వడం జరిగింది.. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మెరుగు లక్ష్మణ్ ఉపాధ్యక్షులు తలరీ శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి మోటాము వెంకటేశ్వర్లు సహాయ కార్యదర్శి కొండపల్లి రాములు మండల ఆర్గనైసింగ్ సెక్రటరి అయిల్ల సమ్మాయ్య మండల సలహాదరు మెరుగు మల్లయ్య ఇట్టి కార్క్రమములో ముఖ్య అతిధి గా రాష్ట్ర ఆర్గనైసింగ్ సెక్రటరి లింగాల రామయ్య పాల్గొన్నారు.

ట్రై సైకిల్ కోసం తహసీల్దార్‌కు వికలాంగుడి వినతి

నవతెలంగాణ-చిట్యాల



మండలంలోని గుంటూరుపల్లి గ్రామానికి చెందిన వికలాంగుడు మంద నాగరాజు ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ట్రై సైకిల్ కోసం విజ్ఞప్తి చేసుకున్నాడు. తహసీల్దార్ ఖాజా మొహీనుద్దీన్‌కు వినతిపత్రం అందజేశారు. వెంటనే స్పందించిన తహసీల్దార్ ఉన్నతాధికారులకు రిఫర్ చేశాడు. సంబంధిత డీఆర్డీఏ శాఖ అధికారులతో మాట్లాడి బ్యాటరీ ట్రై సైకిల్ అందజేసే ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు.

తాడిచెర్ల పీఏసీఎస్ చైర్మెన్‌గా ఇప్ప మొండయ్య

అధికారికంగా ప్రకటించిన ఎన్నికల అధికారి రాజు



నవతెలంగాణ-మల్హర్‌రావు

ఎన్నో ఆటంకాలు, ఎన్నో అవరోధాలు, ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న తాడిచెర్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మెన్ ఎన్నికకు ఎట్టకేలకు తెర పడింది. సోమవారం ప్రాథమిక సహకార సంఘం కార్యాలయంలో ఎన్నికల ప్రత్యేక అధికారి రాజు, సీనియర్ ఇన్‌స్పెక్టర్ శ్రావణ్ రెడ్డి, సీఈఓ సంతోష్ ఆధ్వర్యంలో రాష్ట్ర సహకార సంఘం కమిషనర్ ఆదేశాల మేరకు అధికారికంగా ఎన్నికలు నిర్వహించారు. మొదటగా నామినేషన్ గడువులోపు ఒకే ఒక నామినేషన్ రావడంతో ఏకగ్రీవంగా ఇప్ప మొండయ్యను చైర్మన్‌గా నియమించినట్టు ఎన్నికల అధికారి తెలిపారు. నామినేషన్ సమయం దాటాక బీఆర్ఎస్ డైరెక్టర్లు రావడంతో సమయం దాటిందని, నామినేషన్ చెల్లదంటూ తిరస్కరించారు. దీంతో మధ్యాహ్నం 2గంటలకు మొండయ్యను చైర్మెన్‌గా ఎన్నికైనట్టు నియమక పత్రాన్ని అందజేశారు.

సొసైటీ బలోపేతం చేయడమే లక్ష్యం

సొసైటీని బలోపేతం చేయడమే లక్ష్యంగా ముందుకు వెళ్లామని నూతనంగా ఎన్నికైన చైర్మెన్ మొండయ్య ప్రకటించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దాదాపు 11 సంవత్సరాల తరువాత రాష్ట్ర ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆశీస్సులతో, జిల్లా, మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల, కాంగ్రెస్ పార్టీ సింగిల్ విండో డైరెక్టర్ల సహకారంతో తనకు చైర్మన్ పదవి రావడంపై ఆనందం వ్యక్తం చేశారు. సొసైటీ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. అక్రమాలకు తావులేకుండా, సొసైటీ ద్వారా రైతులకు సబ్సిడీలో విత్తనాలు, ఎరువులు, పంట రుణాలు, దీర్ఘకాలిక, స్వల్పకాలిక రుణాలు అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మెన్ మల్కా ప్రకాష్ రావు, డైరెక్టర్లు బానోతు సమ్మక్క, వొన్న తిరుపతిరావు, సంగ్గెం రమేష్, సర్వర్ నాయక్ పాల్గొన్నారు.

రైతుల సేవే లక్ష్యంగా పని చేయాలి

గత చైర్మన్ పాలనలో అవినీతిమయం
జిల్లాలోనే సొసైటీని ఆదర్శంగా నిలపాలి
మాజీ ఎంపీపీ మలహల్‌రావు
కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు దండు రమేష్



నవతెలంగాణ-మల్హర్‌రావు

మండల కేంద్రమైన తాడిచెర్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పాలకవర్గం రైతు సేవయే లక్ష్యంగా పని చేయాలని, మాజీ చైర్మన్ చెప్యాల రామారావు సొసైటీని అవినీతిమయంగా మార్చడని మాజీ ఎంపీపీ చింతలపల్లి మలహల్‌రావు, కాంగ్రెస్ పార్టీ ఎస్సీసెల్ భూపా లపల్లి జిల్లా అధ్యక్షుడు దండు రమేష్, జిల్లా కార్యదర్శి అయిత రాజిరెడ్డి ఆరో పించారు. సోమవారం పీఏసీఎస్ చైర్మన్‌గా కాంగ్రెస్ పార్టీకి చెందిన ఇప్ప మొండయ్య ఏకగ్రీవంగా చైర్మన్‌గా ఎన్నికైన సందర్భంగా పీఏసీఎస్ కార్యాలయం నుంచి తాడిచెర్ల హనుమాన్ సెంటర్ వరకు కాంగ్రెస్ నాయకులు ర్యాలీగా వెళ్లి బాణ సంచా కాల్చి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బడితేల రాజయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. గత మాజీ చైర్మన్ నాలుగున్నర సంవత్సరాలు సొసైటీని భ్రష్టు పట్టించాడని ఆరోపించారు. అక్రమాలకు, అవినీతికి పాల్పడి దోచుకున్నట్లు పేర్కొన్నారు. అవినీతిలో 51వ విచారణతో అధికారులు తగిన బుద్ధి చెప్పినట్లుగా తెలిపారు. ప్రస్తుతం మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆశీస్సులతో ఎన్నికైన చైర్మన్‌తోపాటు పాలకవర్గం అవినీతి రహిత పాలన అందించాలన్నారు. రైతులకు సకాలంలో సబ్సిడీ విత్తనాలు, ఎరువులు, దీర్ఘకాలిక, స్వల్పకాలిక రుణాలు అందించాలని కోరారు. కొనుగోలు కేంద్రాలతోనే సొసైటీకి ఆదాయం ఉంటుందని, తద్వారా సొసైటీ అభివృద్ధి చెందుతుందన్నారు. చైర్మెన్ ఇప్ప మొండయ్య, వైస్ చైర్మెన్ ప్రకాష్‌రావు, డైరెక్టర్లు వొన్న తిరుపతిరావు, సంగ్గెం రమేష్, సర్వర్ నాయక్, మాజీ సర్పంచ్‌లు రాజునాయక్, ఇందారపు చెంద్రయ్య, యూత్ అధ్యక్షుడు గడ్డం క్రాంతి, కాంగ్రెస్ నాయకులు కేశారపు చెంద్రయ్య, కిషన్ నాయక్, కుంట సది, రాజు నాయక్, విష్ణు వర్ధన్ రెడ్డి, రాహుల్, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

మౌలిక వసతులు కల్పించాలి : రమేష్

మండల కేంద్రమైన తాడిచెర్లలోని ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలుర వసతి గృహంలో మౌలిక వసతులు కల్పించాలని కాంగ్రెస్ పార్టీ ఎస్సిసెల్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు దండు రమేష్ సబంధిత ఉన్నతాధికారులను కోరారు. సోమవారం స్థానిక వసతి గృహాన్ని కాంగ్రెస్ బృందం తనిఖీ చేసింది. వసతి గృహంలోని గదులు, వంట గది, విద్యార్థులకు అందించే వంటలను పరిశీలించారు. గదులు అపరిశుభ్రంగా ఉన్నాయని,నాణ్యత లేని వంటలు చేశారని ఆరోపించారు. వసతి గృహం ఆవరణ అపరిశుభ్రంగా ఉండడంతె దోమలు, ఈగలు వ్యాప్తి చెంది విద్యార్థులకు సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందన్నారు. అనంతరం సమస్యల పట్ల వసతి గృహం వార్డెన్‌తో ఫోన్‌లో మాట్లాడారు వారం రోజుల్లో సౌకర్యాలు కల్పించకుంటే వసతి గృహం ముట్టడి కార్యక్రమం చేపటడతామని హెచ్చరించారు. కాంగ్రెస్ నాయకులు మండల రాహుల్, కుంట సది, ఆకుల శ్రీనివాస్, రాజునాయక్ తదితరులు పాల్గొన్నారు.



ప్రజావాణిలో 46 దరఖాస్తులు

నవతెలంగాణ-మహదేవపూర్

మండల కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మండలంలోని 18 గ్రామ పంచాయతీల నుండి 46 దరఖాస్తులు వచ్చినట్టు తాసిల్దార్ ప్రలాద్ రాథోడ్ తెలిపారు. ఎక్కువ శాతం భూమికి సంబంధించిన దరఖాస్తులు వచ్చినట్టు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ రఘు, తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

బీఎంఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఏ శ్రీనివాస్

నవతెలంగాణ -కోల్‌బెల్ట్



సింగరేణి కోల్ మైన్స్ మజ్దూర్ కార్మిక సంఘ్ (బీఎంఎస్) వర్కింగ్ ప్రెసిడెంట్‌గా భూపాలపల్లి ఏరియా బ్రాంచ్ ఉపాధ్యక్షులు అప్పాని శ్రీనివాస్ నియమితులయ్యారు. ఆదివారం శ్రీరాంపూర్ ఏరియాలో జరిగిన బీఎంఎస్ 28వ వార్షికోత్సవ మహాసభలలో బీఎంఎస్ అధ్యక్షునిగా యాదగిరి సత్తయ్య రెండోసారి ఎన్నికయ్యారు. వర్కింగ్ ప్రెసిడెంట్‌గా శ్రీనివాస్ ఎన్నికయ్యారు. అనేక కార్మిక సంఘాలలో, అనేక సంవత్సరాలుగా కార్మిక నాయకునిగా అనేక హెూదాలలో పనిచేసి, అపార అనుభవం గడించిన అప్పాని శ్రీనివాస్‌కు బీఎంఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పదవి దక్కడంతో భూపాలపల్లి ఏరియా బీఎంఎస్ కార్యకర్తలు, నాయకులలో ఆనందోత్సాహాలు వెల్లువెత్తాయి.

అంగన్‌వాడీ కేంద్రాల్లో 'అమ్మమాట-అంగన్‌వాడీ బాట'



నవతెలంగాణ-మహదేవపూర్

ఐసీడీఎస్ సీడీపీఓ రాధిక ఆదేశాల మేరకు మహాదేవపూర్, సూరారం, పలుగుల అంగన్‌వాడీ కేంద్రాల్లో సోమవారం 'అమ్మమాట-అంగన్‌వాడీ బాట' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ టీచర్లు ర్యాలీ నిర్వహించి రెండున్నర సంవత్సరాల పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాలకు పంపించాలని అవగాహన కల్పించారు. అంగన్‌వాడీ కేంద్రాలకు పంపించిన పిల్లలకు ఉచిత భోజనంతో పాటు దుస్తులు అందజేస్తారని అన్నారు. మహాదేవపూర్‌లో అంగన్‌వాడీ టీచర్లు బీవీ సత్యవాణి, పి సుజాత, నాగలత, జి సునిత, ఫర్జానా, సూరారం గ్రామంలో శోభారాణి, సంతోషి, శాంత, చంద్రిక, గ్రామ కార్యదర్శి బండం అంజలి, కారోబార్ రాజమౌళి, పలుగుల గ్రామంలో అంగన్‌వాడీ టీచర్లు మహేశ్వరి, శైలజ, తిరుపతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

పుట్ట మధు పరామర్శ



నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్‌కు చెందిన ఎనగంటి సమ్మయ్య మాతృమూర్తి ముత్తమ్మ ఇటీవల మరణించింది. వారి స్వగ్రామైన తాడ్వాయి మండలం నార్లాపూర్‌లో సోమవారం బాధిత కుంటుంబాన్ని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పరామర్శించారు. ఆయన వెంట స్థానిక బీఆర్ఎస్ నాయకులు, తదితరులు ఉన్నారు.

వాహనాలను పోలీసుల తనిఖీ



నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ మండలం బొమ్మపూర్ క్రాస్ రోడ్ వద్ద సోమవారం సాయంత్రం మహదేవపూర్ ఎస్సై పవన్ కుమార్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా సరైన ధ్రువపత్రాలు లేని వాహన దారులకు జరిమానా విధించి అనుమానితులను ప్రశ్నించి వదిలిపెట్టారు. ఆయన వెంట స్థానిక సివిల్, సీఆర్పీఎఫ్, పోలీస్‌లు పాల్గొన్నారు.



కాంగ్రెస్ పార్టీలో చేరికలు

నవతెలంగాణ-మహదేవపూర్

మహాముత్తారం మండల బీఆర్ఎస్ ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు ఎర్నేని చిన్న నరసయ్య కాంగ్రెస్ పార్టీలో చేరారు. సోమవారం ఐటీ పరిశ్రమల శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు మంథనిలో జరిగిన కార్యక్రమంలో వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, బోర్లగూడెం మాజీ సర్పంచ్ సూదాటి సుగుణాకర్‌రావు, కణుకునూర్ మాజీ ఎంపీటీసీ తోలం వెంకటేష్, యూత్ కాంగ్రెస్ నాయకులు ముక్లోత్ శ్రీరామ్, నాయక్ తదితరులు పాల్గొన్నారు.

గీత కార్మికుడికి పోలీసుల ఆర్థికసాయం



నవతెలంగాణ-చిట్యాల

మండల కేంద్రానికి చెందిన గీత కార్మికుడు గుర్రపు గట్టయ్య గత సంవత్సరం క్రితం తాటి చెట్టు పైనుంచి ప్రమాదవశాత్తు జారిపడి నడుము విరిగి మంచానికే పరిమితం అయ్యాడు. సోమవారం విషయం తెలుసు కున్న స్థానిక పోలీసులు గుర్రపు గట్టయ్యకు 25 కేజీల బియ్యంతో పాటు, రూ.5000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. పోలీసుల మానవత్వాన్ని చూసి మండల ప్రజలు ప్రశంసిస్తున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీసులు సిద్ధార్థ, లాల్ సింగ్, వెంకటేష్, సుమన్, రాజేందర్, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులు సరికాదు

నవతెలంగాణ-చిట్యాల

నిరుద్యోగుల చలో సెక్రటేరియట్ ముట్టడిలో భాగంగా పోలీసులు అక్రమ అరెస్టులు చేయడం సరికాదని తెలంగాణ ఉద్యమకారుడు బీఆర్ఎస్ చిట్యాల మండల మాజీ యూత్ అధ్యక్షులు జన్నె యుగేందర్, బీజేపీ మండల అధ్యక్షులు బుర్ర వెంకటేష్ గౌడ్ అన్నారు. మంగళవారం నిరుద్యోగులకు మద్దతుగా చలో సెక్రటరీ ముట్టడి సందర్భంగా అక్రమ అరెస్టులు చేయడం ప్రభుత్వ పిరికిపంద చర్య గా పేర్కొన్నారు. బీజేవైఎం జిల్లా నాయకులు గొర్రె శశీ కుమార్, ఏబీవీపీ నాయకులు గోల్కొండ సురేష్, బీజేవైఎం యువమోర్చా మండల నాయకులు జానర్ల కుమార్‌లను చిట్యాల మండల పోలీసులు అర్ధ రాత్రి అరెస్టు చేసి కస్టడీలో ఉంచుకోవడం సరైంది కాదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలల్లోనే తెలంగాణ ఉద్యమకారులను, నిరుద్యోగులను,యువజన, విద్యార్థి నాయకులకు భయపడి అరెస్టు చేయడం సిగ్గుచేటని అన్నారు. ఉద్యోగాలకై ఆమరణ దీక్ష చేస్తున్న ఉస్మానియా విద్యార్థి నాయకుడు మోతిలాల్ పైన నిరుద్యోగులపైన అనుచిత వ్యాఖ్యలు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటలు వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు తక్షణమే జాబ్ క్యాలెండర్ ప్రకటించాలని డీఎస్సీ ఉద్యోగాలు పెంచాలని, గ్రూప్1,2,3,4, ఉద్యోగాలు మంజూరు చేయాలని కోరారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుదామని హెచ్చరించారు.

ముందస్తు అరెస్టులు

మహాదేవపూర్ : డీఎస్సీ వాయిదా వేయాలని గ్రూప్ 1,2 పోస్టులు పెంచాలని డిమాండ్ చేస్తూ నిరుద్యోగులు సచివాలయ ముట్టడికి పిలుపునిచ్చారు. అందులో భాగంగా మహాదేవపూర్ మండలం లోని బీజేవైఎం, ఏబీవీపీ నాయకులను ఆదిఆరం అర్ధరాత్రి అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కి తరలించారు. అరెస్ట్ అయిన వారిలో బీజేవైఎం మండల అధ్యక్షులు రాంశెట్టి మనోజ్, జిల్లా ఉపాధ్యక్షుడు లింగంపల్లి జోగేశ్వర్ రావు కార్యదర్శి బల్ల సంపత్, ఏబీవీపీ నగర కార్యదర్శి పేట సాయి తదితర నాయకులు ఉన్నారు. అదేవిధంగా కాళేశ్వరం పోలీసులు స్థానిక బీజేపీ నాయకులను అరెస్టు చేశారు. కాటారం పోలీసులు అక్కడి బీజేపీ నాయకులు ఆత్మకూరు స్వామి యాదవ్, రంజిత్‌ను అరెస్టు చేశారు ప్రజా ఉద్యమాలను ఎవరు ఆపలేరని నాయకులు అన్నారు.

ఉపముఖ్యమంత్రికి స్వాగతం పలికిన కలెక్టర్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు పూల మొక్క అందజేసి జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌బాషా షేక్ సోమవారం స్వాగతం పలికారు. రైతు భరోసా పథకంపై రైతుల అభిప్రాయాల సేకరణ నేపథ్యంలో హన్మకొండలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ఉమ్మడి వరంగల్ జిల్లా విస్తత స్థాయి సమావేశానికి విచ్చేసిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పూల మొక్కతో స్వాగతించారు.

లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో నోట్‌పుస్తకాల పంపిణీ

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



లయన్స్ క్లబ్ ఆఫ్ జనగామ మిలినియం ఆధ్వర్యంలో క్లబ్ కార్యదర్శి వెర్రి వేణు గోపాల్‌రెడ్డి అధ్యక్షతన లయన్ పూర్వ జోన్ చెర్మెన్ ఎలికట్టె నరేందర్‌గౌడ్ జన్మదినం సందర్భంగా స్థానిక రైల్వే స్టేషన్ దగ్గరలోని కేంద్ర ప్రాథమిక పాఠశాలలో సోమవారం విద్యార్థులకు ఉచితంగా నోటు పుస్తకాలను అందజేశారు. 80 మంది విద్యార్థులకు పంపిణీ చేసిన ఈ కార్యక్రమంలో క్లబ్ కోశాధికారి బండ భిక్షపతి, పూర్వ రీజియన్ చెర్మెన్ శ్రీరాం శ్రీనివాస్, క్లబ్ సభ్యులు దాసరి సుమన్ పాల్గొన్నారు

అన్వేష్‌రెడ్డిని కలిసిన కాంగ్రెస్ నాయకులు





నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

తెలంగాణ రాష్ట్ర సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ సుంకటి అన్వేష్ రెడ్డి సోమవారం బాధ్యతలు చేపట్టిన శుభ సందర్భంగా జనగామ జిల్లాకు చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వ కలిసి అభినందించారు. జిల్లా కిసాన్ సెల్ మాజీ అధ్యక్షులు కొన్నే మహేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున వెళ్లి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు.

బచ్చన్నపేట : తెలంగాణా స్టేట్ సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్‌గా సుంకేట అన్వేష్‌రెడ్డి ప్రమాణ స్వీకారానికి స్టేట్ కిసాన్ కో-ఆర్డినేటర్ నిదిగొండా శ్రీనివాస్ నియోజకవర్గ కిసాన్ కో-ఆర్డినేటర్ జంగిటీ నరేష్‌లు హాజరై శాలు వా కప్పి పుష్పగుచ్ఛం అందించి శుభాకంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ గడిచిన ఐదేళ్లుగా రైతుల కోసం కిసాన్ కాంగ్రెస్ ఎంతో పోరాటం చేసిందని ఇపుడు రైతులందరికీ న్యాయం జరిగేవిధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు.

డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం

- పాలకుర్తి సీఐ మహేందర్ రెడ్డి

నవతెలంగాణ-పాలకుర్తి



డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పాలకుర్తి సీఐ గట్ల మహేందర్ రెడ్డి సూచించారు. వరంగల్ సిపి అంబర్ కిషోర్‌ఝా ఆదేశాల మేరకు సోమవారం మండలంలోని గూడూరు ఉన్నత పాఠశాలలో 8, 9, 10 విద్యార్థిని విద్యార్థులకు డ్రగ్స్ నివారణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిఐ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ డ్రగ్స్ నివారించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆధార్ సేవా కేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-నర్మెట్ట

ఆధార్ కార్డు సేవలను మండలంలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నర్మెట తాసిల్దార్ మైపాల్‌రెడ్డి అన్నారు. నర్మెట్ట మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో ఆధార్ సేవా కేంద్రంనీ సోమవారం తహశీల్దార్ మహిపాల్‌రెడ్డి పున:ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిటి శంకర్, సీనియర్ అసిస్టెంట్ యాదయ్య, ఆర్ఐ సాయిబాబు, జేపీ స్వప్న, రాజశేఖర్, ఉపేంద్ర, కవిత, రేణుక, ఆధార్ ఆపరేటర్ రంజిత్, కల్లూరి గణేష్, సర్వేయర్ అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ విద్యార్థులకు వసతి కల్పించాలని వినతి

నవతెలంగాణ-కొడకండ్ల



మండల కేంద్రంలోని బీసీ హాస్టల్లో ఇంటర్మీడియట్ విద్యార్థులకు వసతి సౌకర్యం కల్పించాలని, జెడ్పిఎస్ఎస్, పాఠశాల ప్రైమరీ స్కూల్ విద్యార్థులకు వడ్డించే మధ్యాహ్న భోజనంలో రాళ్లు పురుగులు వస్తున్నాయని సోమవారం ఏబీవీపీ ఆధ్వర్యంలో తహశీల్దార్ అంజయ్యకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు రాహుల్ స్వామి సాయి రంజిత్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఏడునూతులలో విద్యార్థులకు అక్షరాభ్యాసం

నవతెలంగాణ-కొడకండ్ల



మండలంలోని ఏడు నూతల ప్రభుత్వ పాఠశాలలో వందేమాతరం ఫౌండేషన్ ఆధ్వర్యంలో జ్ఞాన సరస్వతి దేవాలయంలో పూజలందుకున్న పలకలతో విద్యార్థులకు సోమవారం అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా వందేమాతరం ఫౌండేషన్ పూర్వపు జోనల్ ఇన్చార్జి మేడేపల్లి సోమన్న మాట్లాడుతూ పాఠశాలల్లో పురోగతిని సాధించేందుకే ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇటువంటి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ప్రవీణ్ కుమార్ ఉపాధ్యాయులు రేణుక వెంకటేశ్వర్లు బాలిష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-ఆత్మకూరు

ఆత్మకూరు మండలంలోని నాగయ్య పల్లికి చెందిన డీఎస్‌పీ గ్రామ అధ్యక్షుడు మాదాసి రాజు తల్లి మాదాసి వీరలక్ష్మి ఇటీవలి కాలంలో అనారోగ్యంతో మరణించగా ఏబీఎస్ అధ్యక్షుడు కలకోటి మహేందర్, గోల్కొండ బిక్షపతి సోమవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.3 వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో డిబీఎఫ్ జిల్లా అధ్యక్షుడు మాదాసి సురేష్, నాయకులు మాదాసి శ్రీనివాస్, గిన్నారపు భాస్కర్, జినుక అశోక్, మాదాసి సుదర్శన్, మాదాసి నవీన్, గిన్నారపు ప్రమీల, గిన్నారపు సౌమ్య, మారెపల్లి జ్యోతి బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ఉద్యోగ భద్రత కోసం పార్ట్ టైం అధ్యాపకుల వినతి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

కాకతీయ విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న పార్ట్ టైం అధ్యాపకులు కొన్ని ఏళ్లుగా జీత భద్రత లేక ఇబ్బందుల పాలవుతున్నారని కాకతీయ వర్సిటీ పార్ట్ టైం అధ్యాపకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యలు అన్నీ తెలిసిన వ్యక్తి చిర్ర రాజు ఇటీవల కాకతీయ విశ్వవిద్యాలయ పాలకమండలి సభ్యుడుగా నియమింపబడటం సంతోషమని ఆయన్ను అభినందించి పార్ట్ టైం జీత భద్రత గురించి ప్రభుత్వానికి తెలియజేయాలని ఫుల్ వర్క్ లోడ్ ఉన్నవాళ్లు అందరికి జీత భద్రత కలిగించే విధంగా కాంట్రాక్టువల్‌గా కన్వర్ట్ చేసే భాధ్యత తీసుకోవాలని కాకతీయ పార్ట్ టైం అధ్యాపకులు కోరారు. ఈ సందర్భంగా పార్ట్ టైం అధ్యాపకులు కేయూ పాలకమండలి సభ్యుడైన డాక్టర్ చిర్రరాజు ఆత్మీయంగా సన్మానించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.సదానందం, నాతి చందర్, టి.మౌనిక, హెచ్.రమాదేవి, టీ. బిక్షపతి, అచ్చయ్య, సద్గుణ, కెమిస్ట్రీ సతీష్, చింతం ప్రవీణ్, ఫరంఫాతిమా తదితరులు పాల్గొన్నారు.

బడిఈడు పిల్లలను బడిలో చేర్పించిన ముస్కాన్ టీం

నవతెలంగాణ-జనగామ



ఈయన రాష్ట్రాల నుండి గంగమ్మ జిల్లా కేంద్రం వచ్చిన బడిఈడు పిల్లలను పోలీస్ శాఖకు చెందిన ఆపరేషన్ ముస్కాన్ టీం బడిలో చేర్పించారు. జనగామలో మెడికల్ కళాశాల నూతన భవన నిర్మాణం పనుల కోసం ఉత్తర్ ప్రదేశ్, ఛత్తీస్గఢ్, ఒడిషా రాష్ట్రాలకి చెందిన పలు కుటుంబాలకు చెందిన సుమారుగా 14 మంది చదువు మానేసి పనులు నిర్వహిస్తున్నారు. వీరిని గుర్తించిన ముస్కాన్ టీం సోమవారం వారిని ప్రభుత్వ బడిలో చేర్పించారు. ఈ ముస్కాన్ టీంలో ఎస్సై తిరుపతి, హెడ్ కానిస్టేబుల్స్ బాలాజ, హిదాయత్ అలీ, చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ప్రణయ్, ఎన్జీవోస్ నుండి ప్రాజెక్ట్ కో-ఆర్డినేటర్ మనోజ్ కుమార్‌లు ఉన్నారు.

రైతు సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం : ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

నవతెలంగాణ-పాలకుర్తి



రైతు సంక్షేమమే ధ్యేయంగా సీఎం రేవంత్ రెడ్డి నేతత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. సోమవారం రైతు భరోసాపై నిర్వహించిన అభిప్రాయ సేకరణ కార్యక్రమం అనంతరం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ రైతు భరోసా ద్వారా రైతులకు పెట్టుబడి సహాయం అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతుందని తెలిపారు. రాష్ట్రస్థాయిలో రైతు కమిషన్‌ను ఏర్పాటు చేస్తే రైతులకు న్యాయం జరుగుతుందని రైతులు తమ అభిప్రాయాన్ని వెలిబుచ్చారని తెలిపారు. ధరణిలో చోటు చేసుకున్న అవకతవకలను తొలగించేందుకు ధరణి వెబ్సైట్లో మార్పులు తీసుకురావాలని సూచించారని తెలిపారు. ధరణి లోపాలతో అనేకమంది రైతులు నష్టపోతున్నారని, భూమి కబ్జాలో ఒకరు రికార్డుల్లో మరొకరు ఉండడం వల్ల గతంలో రైతుబంధు రికార్డుల్లో ఉన్న వారికే దక్కిందన్నారు. భూమిపై కబ్జాల లేని వారికి పట్టాదారు పాస్ పుస్తకాలు వచ్చాయని వాటిని వెంటనే రద్దుచేసి, కబ్జాలో ఉన్న రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు అందించాలని రైతులు ప్రభుత్వానికి సూచించారని తెలిపారు. రైతు భరోసాతో పాటు రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించిన వృడే రైతులకు అసలైన భరోసా ఉంటుందని అభిప్రాయాన్ని వెలిబుచ్చారని తెలిపారు.

ఎన్నికల హామీలు ప్రకటించి నట్లుగా ధాన్యానికి క్వింటాకు 500 రూపాయలు బోనస్ ప్రకటించాలని రైతులు సూచించారని తెలిపారు. రైతుల అవసరాలతో పాటు పెట్టుబడి సహాయానికి సకాలంలో రైతు భరోసా రైతులకు అందించేందుకు చర్యలు చేపట్టాలని సూచించారని తెలిపారు. రైతులకు ప్రభుత్వం పై నమ్మకం కలిగే విధంగా నిర్ణయాలు తీసుకోవాలని, రైతులకు ఇన్పుట్ సబ్సిడీ అందించడంతో పాటు అసలైన రైతులకు తక్కువ ధరతో ఎరువులను సబ్సిడీపై అందించేందుకు ప్రణాళిక సిద్ధం చేయాలని రైతులు అభిప్రాయపడ్డారని తెలిపారు.

కౌలు రైతులపై అనేక అభిప్రాయాలను వెలిబుచ్చారని, గత ప్రభుత్వం కౌలు రైతులను విస్మరించిందని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కౌలు రైతులను ఆదుకునేందుకు ప్రత్యేక చట్టాన్ని తీసుకురావాలని, ఐడి కార్డులు అందించాలని, కౌలు రైతులను గుర్తించేందుకు పునరాలోచించాలని రైతులు సూచించారని తెలిపారు. రాష్ట్ర బడ్జెట్‌ను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం పది ఎకరాల వరకు రైతులకు రైతు భరోసా అందించాలని రైతులు ఏకగ్రీవంగా తీర్మానం చేశారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న జనాకర్షణ పథకాలను జీర్ణించుకోలేకనే ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నాయని, ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలనురైతులు తిప్పి కొట్టాలని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి సూచించారు.

అర్హులైన రైతులకు రైతు భరోసా అందించడంతో పాటు ఆగస్టు 15 వరకు అర్హులైన రైతులందరికీ రూ.2 లక్షల రుణమాఫీకి కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలకు రైతులు అండగా నిలవాలని సూచించారు.

గానుగుపహాడ్‌లో అమ్మమాట-అంగన్‌వాడీబాట ర్యాలీ

నవతెలంగాణ-జనగామ





అమ్మ మాట అంగన్వాడి బాట అవగాహన కార్యక్రమంలో భాగంగా సోమవారం జనగామ మండలంలోని గానుగు పహాడ్ గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. జనగామ గానుగపహాడ్ గ్రామంలోని స్థానిక ప్రభుత్వఉన్నత పాఠశాలలో సోమవారం శిశు సంక్షేమ శాఖ పిలుపులో భాగంగా అమ్మ మాట అంగన్వాడి బాట అని నినాదంతో పాఠశాల విద్యార్థులతో కలిసి అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటుచేయడం జరిగింది. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్‌వైజర్ నజీమ్ ఉన్నిసా మాట్లాడుతూ చిన్నారులను అంగన్వాడి పాఠశాలలో చేర్పించాలని చదివే వాళ్లకు బంగారు భవిష్యత్తు అని అన్నారు. ప్రతి ఒక్కరూ పిల్లల్ని బడిలో ఉండేటట్లు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. అలాగే రెండున్నర ఏళ్ళు దాటిన చిన్నారులను గుర్తించి పూర్వ ప్రాథమిక విద్య అంగన్వాడి కేంద్రాలలో బోధన పద్ధతిలో పాఠశాల విద్యకు సమాయత్తం చేయడం తదితర అంశాల పైన తల్లిదండ్రులకు అవగాహన కల్పించడంతోపాటు వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని అన్నారు. ప్రతి పిల్లాడు భవిష్యత్తు ప్రతి తల్లిదండ్రుల చేతుల్లో ఉంటుందని అన్నారు.

ప్రభుత్వం విద్యార్థులకు కావాల్సిన సదుపాయాలను కల్పించడం కోసం చర్యలు తీసుకుంటుందన్నారు. విద్యార్థులను ప్రీ ప్రైమరీ స్కూల్లలో పంపిస్తే అలవాటు పడతారని అన్నారు విద్యార్థులకు తొలిమెట్టు అని గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు దడిగే పద్మ, శ్రీదేవి, గుగులోతు అరుణ, ఏఎన్ఎం నవనీత, ఆశా వర్కర్లు ఇందిరా సునీత పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

తరిగొప్పుల : మండల పరిధిలోని అంకుషాపురం, భోజ్యతండా, కొత్త తండా, నర్సాపూర్, పోతారం గ్రామ పంచాయతీలో 'అమ్మమాట- అంగన్వాడీ బాట' కార్యక్రమం సోమవారం నిర్వహించారు. అక్కరాజుపల్లిలో ఐసీడీఎస్ సూపర్వైజర్ వసంత ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మూడేళ్లు నిండిన పిల్లలను అంగన్వాడీ కేంద్రంలో చేర్పించాలని ప్రజలకు తెలిపారు. అంగన్వాడీ కేంద్రంలో నర్సరీ తరగతులు నిర్వహించటం జరుగుతుందని చెప్పారు. ప్రతి ఒక్కరూ తమ పిల్లలను ప్రైవేట్ పాఠశాలలకు పంపించకుండా అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలని కోరారు. దీనికి ముందు గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్, ఆయాలు, బాలింతలు, చంటి పిల్ల తల్లులు, తదితరులు పాల్గొన్నారు.

కొమ్మూరి ఆక్రమించిన భూదాన్ భూమిని స్వాధీనం చేసుకోవాలి

- సిద్దిపేట కలెక్టరేట్ ప్రజావాణిలో సీపీఎం బృందం ఫిర్యాదు



నవతెలంగాణ-జనగామ

జనగామ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి చేర్యాలలో భూధాన్ భూమిని అక్రమంగా పట్టా చేయించుకుని అనుభవిస్తున్నాడని వెంటనే ఈ పట్టా పాస్‌పుస్తకాన్ని రద్దు చేయాలని కోరుతూ సిపిఎం జిల్లా బందం సిద్దిపేట కలెక్టరేట్‌లో అడిషనల్ కలెక్టర్ శ్రీనివాసరెడ్డికి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా సిద్దిపేట జిల్లా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాళ్లబండి శశిధర్, కాముని గోపాలస్వామి లు మాట్లాడుతూ చేర్యాల రెవెన్యూ శివారు లోగల వెయ్యి1030 సర్వే నంబర్‌లో 7-01 భూధాన్ భూమిని రెవెన్యూ, సబ్ రిజిస్ట్రార్‌లను లోబర్చుకొని అక్రమంగా పట్టా చేయించుకోవడం జరిగిందని తెలిపారు. నిరుపేదలకు చెందాల్సిన ప్రభుత్వ భూదాన్ భూమిని అక్రమంగా పట్టా చేయించుకుని పేదలను మోసం చేస్తున్నారని పేర్కొన్నారు. వెంటనే ప్రభుత్వం అక్రమంగా పట్టా చేయించుకున్న భూదాన్ భూమి పట్టాలను వెంటనే రద్దు చేసి ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేశారు.

ఫిర్యాదు చేసిన బృందంలో సిపిఎం చేర్యాల మండల కార్యదర్శి కొంగరి వెంకటమావో, చేర్యాల పట్టణ కార్యదర్శి రాళ్లబండి నాగరాజు, జిల్లా కమిటీ సభ్యులు చొప్పరి రవికుమార్, సిపిఎం నాయకులు బోయిని మల్లేశం,ఆముదాల రంజిత్ రెడ్డి,కొండం సంజీవ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బ్యాటరీ దొంగతనాలకు పాల్పడిన వ్యక్తి అరెస్ట్

నవతెలంగాణ-ధర్మసాగర్



జల్సాలు, క్రికెట్‌బెట్టింగ్‌లకి అలువాటుపడి అధిక డబ్బులు సంపాదించాలనే ఆశతో బ్యాటరీ దొంగతనానికి పాల్పడిన వ్యక్తిని అరెస్టు చేసి,రిమాండ్ కు పంపినట్లు సీఐ మహేందర్ తెలిపారు. సోమవారం పోలీస్‌స్టేషన్ ఆవరణలో విలేకరుల సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడుతూ తూర్పుగోదావరి జిల్లా తాళ్ళరేవు మండలం రంగనాయకపురం గ్రామానికి చెందిన మేడిశెట్టి నాగేశ్వరరావు ప్రస్తుతం సికింద్రాబాద్‌లో తన తల్లిదండ్రులతో నివాసం ఉంటూ గత కొద్ది రోజులుగా ఎవరికి అనుమానం రాకుండా హైదరాబాద్‌లోని లాంగ్ డ్రైవ్‌కార్‌లో కారుని కిరాయికి తీసుకొని ధర్మసాగర్, చిలుపూర్, రఘునాథ్‌పల్లి, జనగామ, బచ్చన్నపేట, చౌటుప్పల్ పోలీస్ స్టేషన్‌ల పరిధిలో ఆగి ఉన్న ట్రాక్టర్, టిప్పర్, లారీలకి సంబంధించిన 25 బ్యాటరీలు దొంగతనాలకు పాల్పడ్డారని తెలిపారు.

గత కొద్ది రోజులుగా, ధర్మసాగర్, చిలుపూర్, రఘునాథ్ పల్లి, జనగామ, బచ్చన్నపేట, చౌటుప్పల్ పోలీస్‌స్టేషన్లలో వీటికి సంబంధించిన కేసులు నమోదయ్యాయి. సోమవారం పోలీస్ సిబ్బందితో రాంపూర్ హైవేరోడ్డు, విఎంఆర్ కాలేజీ అంబేద్కర్ సెంటర్‌వద్ద వాహన తనిఖీ లు చేస్తుండగా, గుర్తు తెలియని వ్యక్తి రెడ్‌కలర్ హుందాయి ఐ-20 కారులో అతి వేగంగా వస్తు పోలీసులను వాహనాన్ని ఆపకుండా వెళుతుండగా ఆ వాహనాన్ని ఆపి తనిఖీ చేయగా అందులో 12 బ్యాటరీలు ఉండడంతో ఆ వాహనాన్ని నడుపుతున్న వ్యక్తిని విచారించగా పూర్తి వివరాలు బయటపడ్డాయని తెలిపారు. ట్రాక్టర్, టిప్పర్, లారీ లకి సంబంధించిన 25బ్యాటరీలు దొంగతనాలు చేసి,రాంపూర్ ఇండస్ట్రియల్ ఏరియాలోని ధనలక్ష్మి రైస్‌మిల్ వెనుకలగల చెట్లపొదల్లో దాచి ఉన్నాయని తెలిపారు. ఈ బ్యాటరీల విలువ అందజా రూ.1.50లక్షలు ఉంటుందన్నారు. అందులో నుండి 12 బ్యాటరీలను హైదరాబాద్‌లో అమ్ముటకై రెడ్ కలర్ హుందాయి ఐ-20 కారులో తరలిస్తుండగా నిందితున్ని అదుపులోకి తీసుకొని జుడీషల్ కస్టడీకి రిమాండ్ కు పంపించడం జరిగిందన్నారు. ఈ కేసును చేదించిన ధర్మసాగర్ సీఐ మహేందర్, ఎస్సైలు రాజు, నరసింహారావు, ఎఎస్ఐ పోచయ్య, క్రైమ్ సిబ్బంది సంపత్, కరుణాకర్‌లను కాజీపేట ఏసీపీ డేవిడ్‌రాజ్ అభినందించారు.

డివైడర్ మధ్య చెట్లతో వాహనదారుల ఇబ్బందులు

నవతెలంగాణ-ఆత్మకూరు



ఆత్మకూరు మండల కేంద్రంలో జాతీయ రహదారి లోని డివైడర్ల మధ్యలో ఏపుగా పెరిగిన చెట్లతో వాహనదారులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. మండల కేంద్రంలో నూతన బస్టాండ్, పాత బస్టాండ్ కెనరా బ్యాంకు వద్ద ప్రధాన కూడళ్లు, జాతీయ ఇక్కడ నుండి రోడ్డు క్రాసింగ్ అవకాశం ఉంది. వరంగల్ నుండి ఏటురునాగారం వెళ్ళు జాతీయ రహదారి గుండా నిత్యం బస్సులు ఇసుక లారీలు నడుస్తూ ఉంటాయి. విటి రాక డివైడర్ మధ్యలో ఏపుగా చెట్లుపెరగడంతో రోడ్డు క్రాసింగ్ చేసే వాహనదారులకు పాద చోదకులకు ఎదురుగా వచ్చే వాహనాలు కనబడటం లేదు. దీంతో ప్రమాదాలు జరిగే అవకాశం లేకపోలేదు. కావున వేంటనే సంబంధిత అధికారులు చొరవ చూపి చెట్లను తొలగించాలని మండల ప్రజలు, వాహనదారులు కోరుతున్నారు.

మానవాళి మనుగడకు మొక్కలు కీలకం

- వనమహోత్సవ లక్ష్య సాధనకు కృషి చేయాలి
- జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా లక్ష్యాల వారీగా ఆయా శాఖలు మొక్కలను నాటాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లాలోని సమీకత అదనపు కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ సంబంధిత జిల్లా అధికారులతో వనమహోత్సవ కార్యక్రమంపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మానవాళి మనుగడకు మొక్కలు ఎంతో కీలకమని పేర్కొన్నారు. 2024-25 సంవత్సరానికి గానూ జిల్లాలో మొత్తం 2,627,800 మొక్కలను నాటే నిర్దేశిత లక్ష్యాన్ని చేరుకోవాలని ఆయా శాఖల అధికారులకు సూచించారు. దీనికి సంబంధించిన యాక్షన్ ప్లాన్ ను రూపొందించుకోవాలని, పర్యావరణ పరిరక్షణకై వనమహోత్సవ లక్ష్య సాధనకు ప్రతి ఒక్కరూ తమ వంతు కృషిచేయాలని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, పచ్చదనాన్ని పెంపొందించడంలో జిల్లాను అగ్రగామిగా నెలకొల్పాలని తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో ఆయా శాఖల సంబంధిత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఇళ్లలోకి వర్షపు నీటితో వృద్ధుల ఇబ్బందులు

- ఇరుకు కల్వర్టును తొలగించాలని ప్రజల వేడుకలు



నవతెలంగాణ-పాలకుర్తి

గత మూడు రోజులుగా కురుస్తున్న చిరుజల్లులతో పాటు సోమవారం కురిసిన భారీ వర్షానికి మండలంలోని లక్ష్మీనారాయణ పురంలో ఇళ్లలోకి వర్షపు నీరు చేరింది. వర్షపు నీరు చేరడంతో వద్దులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. లక్ష్మీనారాయణ పురం నుండి విసునూరు కు వెళ్లే మార్గంలో గతంలో లోలెవెల్ వంతెన ఉండడంతో వర్షపు నీరు సునయాసంగా వెళ్ళిపోయేదని గ్రామస్తులు తెలిపారు. రోడ్డు మరమ్మత్తులో భాగంగా లో లెవెల్ వంతెనపై గత పాలకులు వర్షపు నీరు వెళ్లిపోయేందుకు చిన్న పైపులను ఏర్పాటు చేసి లో లెవెల్ వంతెనను పూడ్చి వేశారని తెలిపారు. వంతెన ఇరుకుగా ఉండడంతో వర్షపు నీరుపైపుల ద్వారా వెళ్లకుండా ఇళ్లలోకి చేరుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఎప్పుడు వర్షం పడిన ఇదే పరిస్థితి ఏర్పడుతుందని బాధితులు తెలిపారు. అధికారులు స్పందించి ఇప్పటికైనా ఇరుకుగా ఉన్న పైపులను తొలగించి పెద్దపైపులు వేసి కల్వర్టు నిర్మాణం చేపట్టాలని బాధితులు, గ్రామస్తులు కోరుచున్నారు.

కేవీపీఎస్ శిక్షణ తరగతుల్లో జనగామ నేతలు

నవతెలంగాణ-జనగామ



హైదరాబాదులో సోమవారం నిర్వహించిన కేవీపీఎస్ రాష్ట్ర స్థాయి సామాజిక శిక్షణ తరగతులకు జనగామ జిల్లా కెవిపిఎస్ నాయకులు హాజరయ్యారు. కెవిపిఎస్రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శుల జాన్ వెస్లీ, స్కైలా బాబుతో జనగామ జిల్లాకు సంబంధించిన కొన్ని విషయాలను మాట్లాడారు. శిక్షణా తరగతులకు జనగామ జిల్లా నుంచి హాజరైన వారిలో జిల్లా అధ్యక్ష, కా ర్యదర్శులు బోట్ల శేఖర్, తూటి దేవదానం, పల్లెర్ల లలిత, గడ్డం యాదగిరి, మరపాక రమేష్, ఆరూరి క్రిష్ణ, కాకర్ల రమేష్, ఎండి.అతీయ సుల్తానా, మచ్చ సంధ్య, గందమాల మనోహర్, గందమాల స్వామి లు ఉన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆటపాటలతో కూడిన విద్య

నవతెలంగాణ-శాయంపేట

అంగన్వాడీ కేంద్రాలలో చిన్నారులకు ఆటపాటలతో కూడిన విద్యను అందిస్తున్నట్లు ఐసిడిఎస్ సూపర్వైజర్ సునీత రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో ఈనెల 15 నుండి 20 వరకు, 6 రోజులపాటు నిర్వహించనున్న అమ్మ మాట -అంగన్వాడి బాట కార్యక్రమాన్ని సూపర్వైజర్ సునీత రెడ్డి సోమవారం ఆధ్వర్యంలో నిర్వహించారు. ర్యాలీ నిర్వహించారు. గర్భిణీలకు, బాలింతలకు, కిశోర బాలికలకు అవగాహన కల్పించారు. కేంద్రంలో పిల్లలకు విద్యను అందించడమే కాక, వయసుకు తగ్గ బరువు, ఎత్తు ఉన్నారా అని కూడా పరిశీలిస్తూ, వారి ఆరోగ్య పరిస్థితిని ప్రతి నెల నెల చూడడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు సుధాకర్, అంగన్వాడీ టీచర్లు జ్యోత్స్న, శ్వేత, రత్నమాల, కవిత, రమ, పుష్ప, అరుణ, ఆయా వినోద, పిల్లలు, తల్లులు పాల్గొన్నారు.

ఎల్కతుర్తి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న అమ్మమాట అంగన్‌వాడీ బడిబాట కార్యక్రమాన్ని మండలంలోని అన్ని గ్రామాల్లో సోమవారం అంగన్వాడి కార్యకర్తలు, గ్రామపంచాయతీ కార్యదర్శులు, ప్రభుత్వ ఉపాధ్యాయులు, ర్యాలీ నిర్వహించారు.మండలంలోని చింతలపల్లి, కేశవాపూర్, ఎల్కతుర్తి, కేంద్రాల్లో ర్యాలీ నిర్వహించి అనంతరం వారు మాట్లాడుతూ మూడేళ్ల నిండిన పిల్లలకు అంగన్‌వాడీ సెంటర్లలో పౌష్టిక ఆహారంతో పాటు చదువు నేర్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు, సుకినే మాలతి, కేశవాపూర్ టీచర్ వసంత, బావుపేట్ టీచర్ మేకల సరిత తదితరులు పాల్గొన్నారు.

నడికుడ : అమ్మ మాట అంగన్వాడి బాట జులై 15 నుండి 20 వరకు జరిగే కార్యక్రమంలో భాగంగా నడికూడ మండల కేంద్రంతో పాటు కౌకొండ గ్రామంలో ర్యాలీ తీయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిడిపిఓ భాగ్యలక్ష్మి హాజరై మాట్లాడుతూ పూర్వ ప్రాథమిక విద్యకు సంబంధించిన అంగన్వాడి పిల్లలను అంగన్వాడీలో చేర్పించి వారి బావిభవితకు పునాది వేయాలని పిల్లలకు పౌష్టిక విలువలతో కూడిన ఆహారాన్ని పిల్లలకు అందించడం వల్ల వారిశారీరక దఢత్వానికి అభివద్ధి కి తోడ్పడతాయని తదితర అంశాలు తల్లులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు కే.శ్రీదేవి, ఎం.రాజారాణి అంగన్వాడీ టీచర్లు ఎస్.అనిత, డి.సంపూర్ణ, డి.కళావతి, డి.వినోద, బి.హేమలత, జె.సుగుణ, ఎ.భాగ్యలక్ష్మి, కౌకొండ గ్రామ అంగన్వాడి టీచర్ ఎండి.కమ్రోన్, అలాగే కార్యదర్శి విద్యాసాగర్, కారోబార్ శంకర్, ఫీల్డ్ అసిస్టెంట్ మేకలరవి, నాయకులు రఘుపతి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, గర్భిణీలు, బాలింతలు, కిషోర్ బాలికలు, ప్రీస్కూల్ పిల్లల తల్లులు, మహిళలు పాల్గొన్నారు.



స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రత్యామ్నాయం కమ్యూనిస్టులదే..

సీపీఐ జిల్లా కార్యదర్శి బి.విజయ సారధి, రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు విశ్వేశ్వరరావు

నవతెలంగాణ-తొర్రూరు

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రత్యామ్నాయం కమ్యూనిస్టులదేనని, కమ్యూనిస్టు పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించి అభివద్ధికి తోడ్పడాలని సీపీఐ జిల్లా కార్యదర్శి బి.విజయ సారథి అన్నారు. సోమవారం స్థానిక లయన్స్ సేవా భవనం లో జరిగిన సీపీఐ నిర్మాణ కౌన్సిల్ సమావేశానికి సీపీఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు తమ్మెర విశ్వేశ్వరరావు తో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశానికి సైరెడ్డి నరసింహారెడ్డి అధ్యక్షత వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రత్యామ్నాయం కమ్యూనిస్టులేనని, కమ్యూనిస్టు పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించి అభివృద్ధికి తోడ్పడాలని వారు కోరారు. బిజెపి విధానాలపై జాతీయస్థాయిలో పోరాటాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఓమ భిక్షపతి, మండల కార్యదర్శి బందు మహేందర్, సహాయ కార్యదర్శి పేర బోయిన కిరణ్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు గణపురం లక్ష్మణ్, డీహెచ్‌పీఎస్ నాయకులు గూడెల్లి ఎల్లయ్య కోటగిరి యకాంతం, మందపురి శ్యాం సుందర్, బూర్గు యాదగిరి, వెంకన్న, పుల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమకారులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలి

కోర్టుకు హాజరైన సీపీఐ నేతలు, గిరిజన రైతులు

నవతెలంగాణ-మహబూబాబాద్

.తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ అధికారంలో ఉన్న 10 ఏళ్ల కాలంలో రాష్ట్రవ్యాప్తంగా వామపక్ష మరియు ఇతర ఉద్యమకారులపై నాడు కెసిఆర్ పెట్టిన అక్రమ కేసులన్నీ ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక రివ్యూ నిర్వహించి అక్రమ కేసులన్నీ ఎత్తివేయాలని సిపిఐ పట్టణ కార్యదర్శి పెరుగు కుమార్, సహాయ కార్యదర్శి రేషపల్లి నవీన్ డిమాండ్ చేశారు... సాలార్ తండా గిరిజన రైతుల భూములు నూతన కలెక్టరేట్ కోసం ఆనాడు అక్రమంగా లాక్కుంటుంటే ఉద్యమించి నకేసులో భాగంగా నేడు సిపిఐ నేతలు గిరిజన రైతులు కోర్టుకు హాజరైనారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సిపిఐ నేతల పోరాట ఫలితంగా గిరిజన రైతులకు ఎకరాకు 21 లక్షల నష్టపరిహారం ప్రభుత్వం ఇచ్చిందన్నారు... ఆనాడు కెసిఆర్ పదేళ్ల కాలంలో అక్రమ నిర్బంధంతో రాష్ట్రవ్యాప్తంగా లక్షలాదిమంది ఉద్యమకారులపై కేసులు పెట్టారన్నారు కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పోలీసు శాఖతో ప్రత్యేకంగా రివ్యూ నిర్వహించి ఈ కేసులన్నీ ఎత్తివేయాలని లేకపోతే కేసులు చుట్టూ తిరుగుతున్న ఉద్యమకారులతో ఆందోళన తప్పదని హెచ్చరించారు. కోర్టుకు హాజరైన వారిలో శివాజీ సురేందర్ వెంకన్న బాలు ఉన్నారు.

సెకండ్ ఎఎన్ఎంలను రెగ్యులరైజ్ చేయాలి

డీఎంహెచ్‌వోకు వినతిపత్రం అందజేత

నవతెలంగాణ-మహబూబాబాద్

సెకండ్ ఏఎన్ఎం లను రెగ్యులరైజ్ చేయాలని ఏఎన్ఎంల సంఘం జిల్లా అధ్యక్షుడు జ్యోతి అశ్విని డిమాండ్ చేశారు సోమవారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సెకండ్ ఏఎన్ఎంలు డిఎంఅండ్ హెచ్ ఓ కళావతికి వినతిపత్రం ఇచ్చారు ఈ సందర్భంగా ఏఎన్ఎం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జ్యోతి. అశ్విని.. ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రేషపల్లి నవీన్ లు. మాట్లాడుతూ2 ఏఎన్ఎంలలను తక్షణమే జీవో నెంబర్16. ప్రకారం రెగ్యులర్ చేయాలన్నారు రెండవ ఎఎన్ఎంల సమస్యలు పరిష్కరించి తక్షణమే రెగ్యులర్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సుమ, దిలీప్‌లు పాల్గొన్నారు.

కాంగ్రెస్ హామీల అమలుకై దశల వారి ఆందోళనకు సిద్ధం కావాలి

నవతెలంగాణ-నెల్లికుదురు



తెలంగాణ రాష్ట్రంలో అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటి అమలులో జాప్యాన్ని నిరసిస్తూ దశల వారి ఆందోళనకు ప్రతి ఒక్కరం సిద్ధం కావాలని సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ ప్రజాబంధ తొర్రూర్ డివిజన్ కార్యదర్శి, ముంజంపల్లి వీరన్న అన్నారు. పార్టీ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు మండల కేంద్రంలో సోమవారం కరపత్రాలను ఆవిష్కరించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జులై 22న మండల కేంద్రాలలో, 29న జిల్లా కలెక్టరేట్ల ముందు ధర్నా నిర్వహిస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరికి తెల్ల రేషన్ కార్డు ఇవ్వాలని, ఇంటి స్థలం గహ నిర్మాణానికి రూ.10 లక్షలు అమలుచేసి ఇవ్వాలని,పెన్షన్లను అందరికీ వెంటనే ఇవ్వాలని అన్నారు. రైతాంగానికి రుణమాఫీ చేసిన వెంటనే కొత్త రుణాలు ఇవ్వాలని,10 ఎకరాల లోపు రైతులందరికీ రైతు భరోసాను ఇస్తూ కౌలు రైతులకు వర్తింప చేయాలని తెలిపాడు. వ్యవసాయ కార్మికులకు 12,000 జీవన భృతి వెంటనే మంజూరు చేస్తూ, భవన నిర్మాణ ఇతర సంఘటిత కార్మికుల సమస్యలు పరిష్కరించాలన్నారు. విద్యార్థులకు స్కాలర్ షిప్పులు పెంచుతూ, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీ బకాయిలను తక్షణమే ఇవ్వాలని, నిరుద్యోగ సమస్యను పరిష్కరిస్తూ జాబ్ కాలండర్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్లను పరిష్కరించకపోతే మండల జిల్లా కేంద్రాలలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నెల్లికుదురు సంయుక్త మండలాల కమిటీ కార్యదర్శి ఇరుగు అనిల్ మల్లయ్య వెంకన్న, రాములు సైదులు, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 18న సీపీఐ జిల్లా నిర్మాణ కౌన్సిల్ ను జయప్రదం చేయాలి

నవతెలంగాణ-బయ్యారం:



ఈ నెల 18న కురవిలో జరిగే సీపీఐ జిల్లా నిర్మాణ కౌన్సిల్ ను జయప్రదం చేయా లని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు కట్టబోయిన శ్రీనివాస్ అన్నారు. సీపీఐ మండల నిర్మాణ కౌన్సిల్ సమావేశం గంగరబోయిన రాజు అధ్యక్షతన సోమవారం నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లా డారు. జిల్లా సమగ్ర అభి వృద్ధికి, ప్రజా సమస్యల పరి ష్కారానికి జిల్లా నిర్మాణ కౌన్సిల్ లో భవిష్యత్ కార్యక్రమం రూపొ ందిస్తామని తెలిపారు. ముఖ్య అతిథిగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబ శివరావు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కల్లపల్లి శ్రీనివా సరా వులు హాజరవుతారని తెలి పారు. వివిధ మండలాల కౌన్సిల్ స భ్యులు సకాలంలో హాజరై జయ ప్రదం చేయాలని పిలు పు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మం డల కార్యదర్శి సారిక శ్రీను, మహిళా సంఘం జిల్లా అధ్యక్షు రాలు నాదెండ్ల పద్మ, మందనపు రాజు, బొడ కాంతి, స్వామి తది తరులు పాల్గొన్నారు.

అలుగు పోస్తున్న బయ్యారం పెద్ద చెరువు

నవతెలంగాణ-బయ్యారం:



ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు కాకతీయులు నిర్మించిన మండల పరిధిలోని పెద్ద చెరువు వరదనీరు చేరడంతో నిండుకుండలా తయారైంది. చెరువు పూర్తిస్థాయి నీటిమట్టం 16.5 అడుగులు నిండడంతో సోమవారం ఉదయం అలుగు పారింది. గత రెండు నెలలుగా చెరువులో నీటిమట్టం కనిష్ట స్థాయికి చేరిందని, భారీ వర్షాల నేపథ్యంలో చెరువు నిండడం సంతోషంగా ఉందని ఆయకట్టు రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి: అదనపు కలెక్టర్

నవతెలంగాణ-మహబూబాబాద్



ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా వివిధ సమస్యలపై వినతులు సమర్పించేందుకు వచ్చిన దరఖాస్తులను లిఅదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో (రెవెన్యూ) డేవిడ్‌లు ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా అదనపు కలెక్టర్ దరఖాస్తుదారుల సమస్యలను సంబంధిత అధికారులకు పరిష్కారానికి తగు ఆదేశాలు జారీ చేశారు. దరఖాస్తులను పరిశీలించి త్వరగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈప్రజావాణిలో రెవెన్యూ శాఖ- 58, డీఆర్‌డీఏ-13, విద్యుత్‌శాఖ-1, మున్సిపల్ శాఖ-10, పోలీస్ శాఖ-02, ఇలా వివిధ విభాగాలకు చెందిన మొత్తం (125) దరఖాస్తులు వచ్చాయని, ఈ దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ నర్మద, సీపీఓ సుబ్బారావు, డిఈఓ రామారావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

చెరువు కాలువ పూడికతీత పనులు త్వరతగతిన పూర్తి చేయాలి

'నవతెలంగాణ' కథనంతో స్పందించిన ఎమ్మెల్యే కనకయ్య

కాలువ మరమ్మత్తుల పనులు సొంత నిధులతో ప్రారంభం

'నవతెలంగాణ' పత్రికకు, ఎమ్మెల్యేకు రైతుల కృతజ్ఞతలు

నవతెలంగాణ-గార్ల:

గార్ల పెద్ద చెరువు తూములకు, కాలువ లకు చేపట్టిన మరమ్మత్తు పనులను వరి నాట్లు ప్రారంభానికి ముందే త్వరితగతిన పూర్తి చేయాలని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు.'కాలువలు పారేదేలా-పంటలు పండేదేలా' నూతన ప్రభుత్వం పట్టించు కోవాలనే శీర్షికతో 'నవతెలంగాణ' దినపత్రికలో శనివారం ప్రచురితమైన కథనానికి స్థానిక ఎమ్మెల్యే స్పందించి యుద్ధప్రాతిపాదికన తన సొంత నిధులతో చెరువు తూములు, కాలువలకు మరమ్మత్తు పనులను సోమవారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే కోరం కనకయ్య



మాట్లాడుతూ మండలానికే తలమానికంగా నిలిచిన పెద్ద చెరువు క్రింద వేల ఎకరాల భూమి సాగు అవుతుందని, ఈ చెరువు ఆయకట్టు క్రింద సన్న, చిన్న కారు రైతులే అధికంగా ఉన్నారని వారికి ఎలాంటి సాగునీటి ఇబ్బందులు తల ెత్తకుండా సొంత నిధులతో మరమ్మత్తు పనులు చేపట్టడం జరిగిందని చెప్పారు. రైతులకు వెన్నుముక గా నిలుస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతులకు రైతు భీమా, రైతు భరోసా అందిస్తుందని, వచ్చే నెలలో రూ.రెండు లక్షల రుణాల మాఫీ ఏకకాలంలో మాఫీ చేసేందుకు ఇప్పటికే ప్రణాళికలు సిద్ధం చేస్తుందని చెప్పారు .రైతులకు, వ్యవసాయానికి అండగా నిలవడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయ మన్నారు. ఈకార్యక్రమంలో సొసైటీ చైర్మన్ వడ్లమూడి దుర్గా ప్రసాద్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు ధనియాకుల రామారావు, ఎంపీపీ భట్టు నాగరాజు, తహ శీల్దార్ రవీందర్, ఎంపీవో రజని, ఇరిగేషన్ ఎఈ వంశీకృష్ణ, సీనియర్ నాయకులు వెంకటరెడ్డి, మన్నెపల్లి సైదయ్య, భూక్య నాగేశ్వరరావు, జి.శ్రీను, కె.శ్రీనివాస్, రైతులు జి.ఈర్య, సాయన్న, భద్రాజి, పరుచూరి వెంకటేశ్వర్‌రావు, బాబు, టి.శ్రీ నివాస్, యాదగిరి, ఎం.బిచ్చు, విశ్రాంత ఉద్యోగి కస్నానాయక్‌లు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల సమస్యలను వెంటనే పరిష్కరించాలి



ఎమ్మెల్యే మురళీనాయక్ క్యాంప్ ఆఫీస్ ఎదుట ధర్నా

డిమాండ్‌లు పరిష్కరించకపోతే 19న కమిషనరేట్ ముట్టడి

నవతెలంగాణ-మహబూబాబాద్

అంగన్‌వాడీలకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెంచాలని టీచర్లకు రూ.రెండు లక్షలు, ఆయాలకు రూ.లక్ష ఇవ్వాలని కోరుతూ సోమవారం తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మురళి నాయక్ క్యాంపు కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా కార్యదర్శి స్నేహ బిందు, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు మాట్లాడుతూ అంగన్‌వాడీలకు తక్షణమే రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ.రెండు లక్షలు, హెల్పర్లకు రూ.లక్ష ఇవ్వాలని వీఆర్ఎస్ సౌకర్యం కల్పించాలని వారు డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం అంగన్‌వాడీ ఉద్యోగుల సమ్మె సందర్భంగా రూ.2 లక్షలు, హెల్పర్స్ కు లక్ష, పెన్షన్స్ సౌకర్యం, వీఆర్ఎస్ సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చింది. .అనంతరం ప్రభుత్వం మారి రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి అయి ఏడు నెలలు గడుస్తున్నా అంగన్‌వాడీల పట్ల కక్షపూరితంగా పాత జీవో 10ని తీసుకు వచ్చి అతి తక్కువ డబ్బులు ఇచ్చి 65 సంవత్సరాలు దాటిన వారందరిని నిర్లక్ష్యంగా జులై 1 నుంచి ఇంటికి పంపాలని నిర్ణయించడం దుర్మార్గమన్నారు. అంగన్‌వాడీలు గత 49 సంవత్సరాల నుంచి సేవల ందిస్తున్నారని వారిని ఉట్టి చేతులతో ఇంటికి పంపే కుట్రలు పన్నుతున్నారని ఇది సబబు కాదని వారు తెలిపారు. ఎమ్మెల్యే మురళీనాయక్ అందుబాటులో లేకపోవడంతో వారి ఆదేశానుసారం మండల తహసీల్దార్‌భగవాన్ రెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కుమ్మరికుంట నాగన్న జిల్లా కమిటీ సభ్యులు వాసం దుర్గారావు, యూనియన్ జిల్లా నాయకులు తిరుపతమ్మ, మంగమ్మ, మల్లికాంబ, ఆండాలు, సలీమా, వీరలక్ష్మి, మంగ, ధనలక్ష్మి, సరస్వతి, మంజుల తదితరులు పాల్గొన్నారు.

జీవో నెం.0ని తక్షణమే రద్దు చేయాలి

పాలకుర్తి ఎమ్మెల్యే ఇంటి ఎదుట ధర్నా

తొర్రూరు:



అంగన్‌వాడీలకు నష్టం చేసే జీవో నెంబర్ 10ని తక్షణమే రద్దుచేసి, పెండింగ్ లో ఉన్న అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా నాయకులు బొల్లం అశోక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం తొర్రూరు మండల కేంద్రంలో పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి ఇల్లును తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో ముట్టడించారు. అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని నినాదాలు చేస్తూ వారి ఇంటి ముందు ధర్నా నిర్వహించారు.అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఎమ్మెల్యే వ్యక్తిగత సహాయకురాలు శ్రీలతకు అందజేశారు. ఈకార్యక్రమానికి తొర్రూర్ ప్రాజెక్ట్ అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ ప్రాజెక్ట్ అధ్యక్ష కార్యదర్శులు గండి శైలజ, పసుల స్వరూపలు, సీఐటీయూ జిల్లా నాయకులు బొల్లం అశోక్ లు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియ సీఐటీయూ ఆధ్వర్యంలో అంగన్‌వాడీలు, ఆయాల సమస్యలు పరిష్కరించాలని రాష్ట్రవ్యాప్తంగా ఎమ్మెల్యేల ఇండ్లు ముట్టడి కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. అంగన్‌వాడీలకు నష్టం చేసే జీవో నెంబర్ 10ని రద్దు చేయాలని, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్, టీచర్‌కు రూ. 2 లక్షలు, హెల్పర్స్‌కు రూ. లక్షకు పెంచి పెన్షన్ ఇవ్వాలని, అదేవిధంగా వీఆర్ఎస్ సౌకర్యం కల్పిస్తూ కొత్త జీవోను చేయాలని వారు డిమాండ్ చేశారు. 2023 లో రాష్ట్రవ్యాప్తంగా 24 రోజుల సమ్మె చేస్తే అప్పుడున్న ప్రభుత్వం స్పందించి సమస్యలు పరిష్కరిస్తామని హామీని ఇచ్చిందన్నారు. ఎన్నికల అప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరిస్తామని మేనిఫెస్టోలో పెట్టడం జరిగిందని, కాని అధికారంలోకి వచ్చిన తర్వాత జీవో నెంబర్ 10ని తీసుకొచ్చి అంగన్‌వాడీలకు నష్టం చేసేలా ఈప్రభుత్వం చూస్తుందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణమే ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన హామీలను అమలు చేయాలని, అనేక ఆన్‌లైన్ యాప్‌లను ఏర్పాటు చేసి అంగన్‌వాడీలను వేధిస్తున్నారని అవన్నీ రద్దు చేసి ఒకే యాప్ ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఇప్పటికైనా ప్రభుత్వం అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి రూ.26 వేల కనీస వేతన చట్టం అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించి వెంటనే సరైన నిర్ణయం తీసుకోవాలని లేనియెడల ఈనెల 19వ తేదీన రాష్ట్ర ఐసీడీఎస్ కమిషనర్ కార్యాలయం ముట్టడిని సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిర్వహిస్తామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో సీఐటీయూ మండల కార్యదర్శి జమ్ముల శ్రీను, మార్క సాంబయ్య, ఎండీ యాకూబ్, యాకన్న, అంగన్‌వాడీ టీచర్లు సుకన్య, మంజుల, ఎం.యాకలక్ష్మి, ఝాన్సీ, సరళ, సైదాబీ, సురేఖ,అరుణ, వెంకటలక్ష్మి, లలిత, సంధ్యారాణి, హెల్పర్స్ సరిత, ధనలక్ష్మి, సుభద్ర, స్వరూప, కొమరమ్మ, చక్రి, సలేంద్ర, పెద్ద వంగర, తొర్రూరు మండలం లో ఉన్న అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు పాల్గొన్నారు.



అంగన్‌వాడీల రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెంచాలి..

ఎమ్మెల్యే రామచంద్రునాయక్ క్యాంప్ ఆఫీస్ ఎదుట ధర్నా

మరిపెడ:

అంగన్‌వాడీలకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెంచాలని టీచర్లకు రూ.రెండు లక్షలు, ఆయాలకు రూ.లక్ష రూపాయలు ఇవ్వాలని కోరుతూ సోమవారం డోర్నకల్ నియోజకవర్గ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రామ చంద్ర నాయక్ క్యాంపు కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్షురాలు బెస్త సంపూర్ణ, సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ మాట్లాడుతూ అంగన్‌వాడీలకు తక్షణమే రిటైర్మెంట్ బెనిఫిట్ రూ.రెండు లక్షలు, హెల్పర్ల కు రూ.లక్ష రూపాయలు ఇవ్వాలని, వీఆ ర్ఎస్ సౌకర్యం కల్పించాలని వారు డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం అం గన్‌వాడీ ఉద్యోగుల సమ్మె సందర్భంగా రూ.2 లక్షలు, హెల్పర్స్‌కు రూ.లక్ష, పెన్షన్స్ సౌకర్యం, వీఆర్ఎస్ సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చింది .అనంతరం ప్రభుత్వం మారి రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయి ఏడు నెలలు గడుస్తున్నా అంగ న్వాడీల పట్ల కక్షపూరితంగా పాత జీవో 10ని తీసుకు వచ్చి అతి తక్కువ డబ్బులు ఇచ్చి 65 సంవత్సరాలు దాటిన వారందరిని నిర్లక్ష్యంగా జులై 1 నుంచి ఇంటికి పంపాలని నిర్ణయించడం దుర్మార్గమన్నారు.ఎమ్మెల్యే రామచంద్రునాయక్ అందుబాటులో లేకపోవడంతో వారు ఫోన్‌లో మాట్లాడి మాసమస్యల్ని పరిష్కరించేవిధంగా చూస్తామని చెప్పారు. దీంతో ధర్నా కార్యక్రమాన్ని ముగించామన్నారు. .ఎమ్మెల్యే సమస్యల్ని పరిష్కరించకపోతే భవిష్యత్తులో మా సమస్యల కోసం పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని వారు హెచ్చరించారు . ఈకార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దుండి వీరన్న సీఐటీయూ నాయకులు నందిపాటి వెంకన్న, కొండ ఉప్పలయ్య, బండ వీరస్వామి, నర్సింహపేట, దంతాలపల్లి, చిన్న గూడూరు, మరిపెడ, కొరవి, డోర్నకల్, మం డలాల అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ లీడర్లు, అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ పాల్గొన్నారు.

సీతారామ ప్రాజెక్టు నీటిని ఏజెన్సీ మండలాలకు సాధించుకునేందుకు పోరాడాలి

ఇల్లందులో జరుగే సదస్సును జయప్రదం చేయాలి

నవతెలంగాణ-బయ్యారం:

నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ 2016 ఫిబ్రవరి 16 న శిలాఫలకం వేసి హామీ ఇచ్చిన ప్రకారం రోళ్ళపాడు రిజర్వాయర్ నిర్మాణం పనులు యుద్ధప్రాతిపదికన పూర్తిచేసి ఇల్లందు, కొత్తగూడెం, మణుగూరు, డోర్నకల్, ములుగు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో ఏజెన్సీ మండలాలన్నింటికీ మొట్ట మొదటగా సాగునీరు అందించేందుకు, ఆదివాసుల భూములను మూడు పంటలు పండే విధంగా సస్యశ్యామలం చేస్తామని ఇచ్చిన హామీ అమలు కోసం ఉద్యమం చేయాల్సిన అవసరం ఉందని సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు మోకాళ్ళ మురళీకృష్ణ అన్నారు. ఏజెన్సీ మండలాలలకు సీతారామ ప్రాజెక్టు జలాల సాధన కోసం ఈనెల 16న రెండు న్యూడెమోక్రసీల ఆధ్వర్యంలో ఇల్లందులో జరుగు సదస్సును జయప్రదం చేయాలని అన్నారు. సీతారామ ప్రాజెక్టు జలాల సాధన కోరుతూ సోమవారం మండల కేంద్రంలోని గడ్డం వెంకట్రామయ్య విజ్ఞాన కేంద్రం ఎదుట జరిగిన కార్యక్రమంలో మురళీకృష్ణ ప్రసంగించారు. కాంగ్రెస్‌పార్టీ తమ ఎన్నికల ప్రణాళికలో పేర్కొన్నట్టుగా సీతారాం ప్రాజెక్టు నీళ్లను మొట్ట మొదటగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అశ్వాపురం, మణుగూరు, పినపాక, భద్రాచలం, బూర్గంపాడు, పాల్వంచ, లక్ష్మీదేవి పల్లి, టేకులపల్లి, గుండాల, ఆళ్లపల్లి, ఇల్లందు,



గార్ల, బయ్యారంతో పాటు మహబూబాబాద్ జిల్లాలోని గంగారం, కొత్తగూడెం, గార్ల, బయ్యారం తదితర ప్రాంతాలకు సాగునీరు అందించే విధంగా తక్షణమే అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. జిల్లాకు అన్యాయం జరుగుతున్న తీరుకు వ్యతిరేకంగా సీతారాం ప్రాజెక్టు నీళ్లను మన భూములకు అందించాలని కోరుతూ భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాల ఏజెన్సీ మండలాల రైతు కూలీలందరూ ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో పార్టీ గ్రామ నాయకులు కొదుమూరి నాగేశ్వరరావు, కోనూరి యుగంధర్, పొన్నం రమేష్, వీరబోయిన ఐలయ్య, నిడికొండ మహేష్, నేతకాని రాకేష్, ఊకె శేషు, కసనబోయిన స్వామి తదితరులు పాల్గొన్నారు.

అంగనవాడీల సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే కు వినతి

నవతెలంగాణ-గార్ల:



అంగనవాడీ టీచర్ లకు రిటైర్మెంట్ బెనిఫిట్స్,పెన్షన్ లు పెంచుతూ, వీఆర్ ఎస్ కల్పి ంచాలని, జీవో నెంబరు 10ని తక్షణమే రద్దు చేయాలని అంగన్ వాడీ వర్కర్స్ యూనియన్ మం డల అధ్యక్షురాలు తాళ్ళూరి పద్మ కోరారు. అంగనవాడీ ల సమస్యలను ప్రభుత్వం దృష్టి కి తీసుకువెళ్ళి సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం సీతంపేట గ్రామానికి వచ్చిన స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య కు అంగనవాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్(సీఐటీయూ) అధ్వర్యంలో వినతి పత్రం ఇచ్చారు. అంగన్ వాడిల సమస్యల పరిష్కరానికి గత ప్రభుత్వ హయాంలో అనేక అందోళన లు, పోరాటాలు చేశామని నాటి మంత్రి సత్యవతి రాథోడ్ తో చర్చలు సైతం జరిపామని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే సమస్యలను పరిష్కారిస్తామని ఎన్నికల సమయంలో ఇచ్చిన హమీలను అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.వినతి పత్రం ఇచ్చిన వారిలో సుజాత, క్రిష్ణ కుమారి తదితరులు ఉన్నారు.

కార్మికులు ఐక్యంగా పోరాడాలి..

యూనియన్ నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-మహబూబాబాద్



కార్మికులు తమ సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా పోరాడాలని అప్పుడే వారికి న్యాయం జరుగుతుందని సీఐటీయూ అనుబంధ భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు బానోత్ శంకర్, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక భవననిర్మాణ కార్మిక సంఘం కార్యాలయంలో మార్బుల్ అండ్ టైల్స్ వర్కర్స్ యూనియన్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ కార్మికులు తమ సమస్యలను పరిష్కరించుకోవాలంటే ఐక్యంగా ముందుకు సాగాలని తెలిపారు. భవన నిర్మాణ రంగంలో కార్మికులు అనేక రకాల ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని తెలిపారు. భవన నిర్మాణ సంక్షేమ బోర్డు ద్వారా వారికి అందాల్సిన సౌకర్యాలు అందడం లేదని తెలిపారు. మార్బుల్ అండ్ టైల్స్ వర్కర్స్ ఇటీవల కాలంలో బాగా పెరిగారని కాని వారి మధ్య ఐక్యత లేక సరైన వేతనాలు లేవని, వాటిని పెరుగుతున్న ధరలకు అనుగుణంగా పెంచుకోవాలని కోరారు. ఈసందర్భంగా యూని యన్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. యూనియన్ గౌరవాధ్యక్షులుగా ఎండీ. అంజద్, అధ్యక్షులుగా బాబురావు, ఉపాధ్యక్షులుగా ఎండీ.పాషా, కార్యదర్శిగా ఎండి షబ్బీర్, సహాయ కార్యదర్శిగా వెంకన్న కోశాధికారిగా రమేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ప్రైవేటు ఆస్పత్రుల్లో.. డీఎంహెచ్‌వో తనిఖీ..

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ పట్టణంలోని పలు ప్రైవేట్ ఆస్పత్రులను జిల్లా డీఎంహెచ్‌వో కళావతిబాయి తనిఖీ చేశారు. సోమవారం డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ అంబరీష ఆధ్వర్యంలో మహబూబాబాద్ పట్టణంలోని సురక్ష హాస్పిటల్, డాక్టర్ వీరూస్ ఏవిల డయాగ్నోస్టిక్ సెంటర్, ధరణి హాస్పిటల్లను తనిఖీ చేశారు సురక్ష హాస్పిటల్ ను తనిఖీ చేయగా బయో మెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్ సర్టిఫికేట్ గడువు ముగిసిందిగా గుర్తిచండం, ఆసుపత్రి పరిసరాలు అపరిశుభ్రంగా వుండడం హాస్పిటల్ మేనేజ్‌మెంట్, సిబ్బందికి హెచ్చరికలు జారీ చేసి నోటిస్ జారీ చేసి 3 రోజులలో జవాబు ఇవ్వని యెడల క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ ఆక్ట్ ప్రకారరా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అదే విధంగా డాక్టర్ వీరూస్ ఏవి డయాగ్నోస్టిక్ సెంటర్‌ను తనికి చేసి పిసిపిఎన్‌డిటి ఆక్ట్ ప్రకారంగా నోటిస్‌లు జారీ చేశారు. జరిగింది. ఈసందర్భంగా డిఎంహెచ్ఓ మాట్లాడుతూ ప్రతి హాస్పిటల్ మేనేజ్మెంట్ వారు ధరల పట్టికను ప్రదర్శించాలని, ఫైర్ సేఫ్టీ మెసర్స్ కు సంబందించిన పరికరాలను అమర్చుకోవాలని, జిల్లాలో క్రమం తప్పకుండ తనిఖీలు చేపట్టడం జరుగుతుందని, ఎవరైనా క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ ఆక్ట్ ప్రకారం గా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యలయం లో నమోధు చేయించుకోవాలని, తనికీలలో గుర్తిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ అంబరీష, డిప్యూటీ మాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్, సిహెచ్ఓ కృష్ణార్జున్ రావు, ఇన్‌చార్జ్ డి.పిహెచ్ ఎస్ ఓ మంగమ్మ, ఎస్‌యూఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సీహెచ్‌సీ ఆస్పత్రిలో వైద్యులను నియమించాలి

నవతెలంగాణ-గార్ల:

స్థానిక ముప్పై పడకల ఆసుపత్రిలో వైద్యులు, సిబ్బందిని తక్షణమే ఏర్పాటు చేయాలని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు కందునూరి కవితా, మండల కార్యదర్శి అలువాల సత్యవతిలు డిమాండ్ చేశారు. స్థానిక ప్రభుత్వ హాస్పిటల్‌లో నెల కొన్న సమస్యలను పరిష్క రించాలని ఐద్వా మండల కమిటీ అధ్వ ర్యంలో సోమవారం స్థానిక సీహెచ్‌సీ హాస్పిటల్ ముందు నిరాహార దీక్షలను చేపట్టారు.. ఈదీక్షలో మండల అధ్యక్షురాలు మల్లెల నాగమణి, నాయకులు సిహెచ్.మౌనిక, టి.రమా, మాజీ ఎంపీటీసీ వి.పద్మ టి.పద్మలున్నారు. సంఘీభావం తెలిపిన వారిలో సీపీఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్, విశ్రాంత ఉద్యోగి బి.కస్నానాయక్, మల్లి బాబు, బి.కాంతారావు, వివిధ ప్రజా సంఘాల నాయకులు ఉన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్-ములుగు

మంగళవారం జులై 16, 2024 www.navatelangana.com

ప్రజావాణి ఫిర్యాదులను పరిష్కరించాలి

అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పిశ్రీజ

నవతెలంగాణ-ములుగు

ప్రజావాణి ఫిర్యాదులను అధికారులు వెంట వెంటనే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి. శ్రీజ ఆదేశించారు. ఎంతో దూరం నుంచి సమస్యలు పరిష్కారం అవుతాయని భావిస్తూ వస్తున్న బాధితులకు భరోసా కల్పించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరం లో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి. శ్రీజ, అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి తొ కలిసి ప్రజావాణి ఫిర్యాదులను ప్రజల నుంచి స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన ప్రతి ఫిర్యాదును అధికారులు



పరిష్కరించాలని సూచించారు. కార్యక్రమాల్లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డిఆర్డిఓ శ్రీనివాస్ కుమార్, డీఎం అండ్ హెచ్ఓ అప్పయ్య, డిసీఎస్ ఓ రాంపతి, డిసిఓ సర్దార్‌సింగ్, ఎల్‌డీఎం రాజ్‌కుమార్, సీపీఓ ప్రకాష్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ తుల రవి, ఇతర అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఎంపీఓలు, తదితరులు పాల్గొన్నారు.

ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న ఐటీడీఏ అధికారులు

గిరిజన సంక్షేమ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు నునావత్ మహేష్ నాయక్

నవతెలంగాణ-ములుగు

ములుగు జిల్లా ఏటూరునాగారంలోని ఐటీడీఏలో అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవ హరిస్తూ నిబంధనలను తుంగలో తొక్కుతున్నారని గిరిజన సంక్షేమ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ జిల్లా కమిటి సభ్యుడు నూనావత్ మహేష్ నాయక్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోనీ జిల్లా గిరిజన సంక్షేమ



సమితి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశానికి నునావత్ మహేష్ నాయక్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కొంతమంది అధికారులు ఏళ్ల తరబడిగా విధులు నిర్వర్తిస్తూ సామాన్య ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలను సామాన్య ప్రజలకు అందకుండా మధ్యవర్తుల అనుసంధానంతో ఇష్టా రాజ్యంగా వ్యవహరిస్తూ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. ఐటీడీఏలో కొంతమంది అధికారులు తమ కనుసైగలో మధ్యవర్తిత్తులను ఏర్పాటు చేసుకొని గిరిజనులకు అందాల్సిన ప్రభుత్వ ఫలాలను చేరకుండా తప్పుదోవ పట్టిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఐటీడీఏలోని కొంతమంది అధికారులు కనీసం ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను స్వీకరించలేని స్థితిలో ఉన్నారంటే వారు ఏ స్థాయిలో దళారులతో చేతులు కలిపారో అర్థమవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటివరకు ఐటీడీఏలో పాలకమండలి సమావేశం నిర్వహించకుండా ఏళ్ల తరబడిగా నిర్లక్ష్యం చేస్తూ గిరిజన బిడ్డలకు అవగాహన కల్పించడంలో అధికారుల వైఫల్యం కర్లకు కట్టినట్టు కన బడుతుందని అన్నారు. ఇప్పటికైనా స్థానిక మంత్రి సీతక్క జిల్లా కలెక్టర్ దివాకర చొరవ తీసుకొని అభివద్ధికి ఆమడ దూరంలో ఉన్న ఆదివాసి బిడ్డలకు అండగా నిలబడాల్సిన అవసరం ఉందని తెలిపారు. కార్యక్రమంలో గిరిజన సంక్షేమ సేవా సమితి నాయకులు అశోక్, మురళీ, పవన్, చంటి, రాహుల్, శ్రీకాంత్, పవన్ పాల్గొన్నారు.

వరదల పట్ల అవగాహన పెంచుకోవాలి

నవ తెలంగాణ-గోవిందరావుపేట

వరదల పట్ల సమీప గ్రామాల ప్రజలు అవగాహన పెంచుకోవాలని పసర పోలీస్ స్టేషన్ ఎస్.ఐ ఏ కమలాకర్ అన్నారు. సోమవారం మండలంలోని రాఘవపట్నం గ్రామంలో గ్రామ ప్రజలకు వరదలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.వర్షకాలం సంభవించు వరదలను దష్టిలో ఉంచుకొని జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. గత అనుభవాల దశ్య గ్రామం లో వరద తాకిడి పెరుగుతే ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో గ్రామస్తులకు సూచనలు చేశారు. ఏదైనా ప్రమాదం అనిపిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించాలని, వరద ముంపుకు గురి కావటానికి అవకాశం ఉన్న ప్రాంతాల వారు వర్ష తీవ్రత బట్టి వరద తాకిడిని అంచనా వేస్తూ ముంపు ప్రాంతాన్ని కాలి చేసి సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని సూచించారు.

ముదిరాజ్‌లను బిసిడి నుంచి బీసీఏలోకి మార్చాలి

నవతెలంగాణ-ములుగు

ముదిరాజ్‌లను బిసిడి నుంచి బీసీఏలోకి మార్చాలని కోరుతూ సోమవారం ములుగు తహసీల్దార్ కార్యాలయంలో డిటీ విజయ కుమార్‌కు వినతిపత్రాలు అందించారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం నేతలు మాట్లాడుతూ ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం గత ఎన్నికల మేనిఫెస్టోలో ముదిరాజులను బీసీ డీ నుండి ఏగా మార్చుటకు మేనిఫెస్టోలో చేర్చారని, మేనిఫెస్టోలో ఉన్న అంశాలను అమలు పరచుటకు ములుగు తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్‌కు వినతిపత్రం సమర్పించి వినతి పత్రం సీఎం రేవంత్ రెడ్డి కి పంపించవలసిందిగా కోరారు.ఇట్టి కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ ఫిషరీస్ ప్రెసిడెంట్ సాదు రఘు, గౌరవ అధ్యక్షులు వెంకట మల్లయ్య, జిల్లా డైరెక్టర్ శంకర్, ఐలయ్య, రెడ్డి నరసయ్య, బండి నరసయ్య, కోటయ్య, బొమ్మెడ రాజయ్య, ఎద్దు రాజ్ కుమార్, సారంగపాణి, పిట్టల వెంకటస్వామి, రెడ్డి గణపతి, తదితరులు పాల్గొన్నారు.

పిల్లలను అంగన్‌వాడీల్లో చేర్పించాలి

పౌష్టిక లోపం ఉన్న పిల్లలపై ప్రత్యేక దష్టి సారించాలి

పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క

ఈ నెల 15 నుంచి 20 వరకు అమ్మ మాట-అంగన్‌వాడీ బాట

నవతెలంగాణ-ములుగు



ఒత్తిడి లేని విద్యను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, అంగన్వాడీలో పిల్లలను నమోదు చేయంచి వారి భవితకు పునాది వేయాలని పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క అన్నారు. సోమవారం జిల్లాలోని మహ్మద్‌గౌస్‌పల్లి అంగన్‌వాడీ కేంద్రంలో తెలంగాణా ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా తీసుకువస్తున్న అమ్మ మాట-అంగన్వాడీ బాట కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్‌తో కలిసి మంత్రి సీతక్క ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సామాన్యుడికి విద్య అందని ద్రాక్షలా మారిందని, మూడేండ్లు దాటిన ప్రతి చిన్నారిని తల్లిదండ్రులు అంగన్‌వాడీల్లో చేర్పించాలని సూచించారు. అమ్మ స్థానంలో ఉన్న అంగన్‌వాడీ సిబ్బంది, పిల్లలకు అమ్మ ప్రేమను పంచేలా చూడాలని సూచించారు. అనంతరం అంగన్వాడీ కేంద్రంలో కొత్తగా ప్రీస్కూల్ (పూర్వ ప్రాథమిక విద్య)లో చేరిన చిన్నారులకు మంత్రి జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్, డీడబ్లుఓ తో కలిసి అక్షరాభ్యాసం చేయించారు. ఐదేండ్లు నిండి ప్రాథమిక పాఠశాలకు వెళ్తున్న పిల్లలు ప్రత్యేక వస్త్రధారణలో రాగా వారికి మంత్రి సర్టిఫికెట్లు ప్రదానం చేసి గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. కార్యక్రమంలో ఓఎస్‌డి మహేష్ బి గీతే, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ, డిడబ్లుఓ స్వర్ణలత లెనినా, సీడీపీవోలు స్వాతి, హేమలత, మల్లీశ్వరి, శిరీష, ప్రేమలత, ఎంపీడీవోలు, ఎంఈఓలు పాల్గొన్నారు.

ఉద్యమకారుల ఆకాంక్షలను నెరవేర్చాలి

నవతెలంగాణ-కాశిబుగ్గ



తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షలను నెరవేర్చాలని ఉద్యమకారుల వేదిక నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం ములుగురోడ్డు సమీపంలోని మైనారిటీ ఫంక్షన్ హాల్‌లో గోధుమల కుమారస్వామి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రౌండ్‌టేబుల్ సమావేశానికి హాజరైన తొలితరం ఉద్యమకారుడు డాక్టర్ ఆనిక్ సిద్ధిఖి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కవులు, కళాకారులు విద్యార్థులు, ఉద్యోగులు, మేధావులు సబండ వర్గాల ప్రజలు క్రియాశీలకంగా ఉద్యమాన్ని నిర్మించి ఆత్మబలి దానాలతో ఆనాటి ప్రభుత్వ అణచివేతను ఎదుర్కొని ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించారని గుర్తు చేశారు. ఉద్యమకారుల ఆత్మ బలిదానులతో ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రాన్ని కేసీఆర్ కుటుంబ పాలనగా మార్చి రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. స్వరాష్ట్ర సాధన కోసం నిజాయితీగా పోరాడిన వారిని పక్కనపెట్టి ఉద్యమ ద్రోహులను అందలమెక్కించారని మండిపడ్డారు. అనంతరం వేదిక రాష్ట్ర కోఆర్డినేటర్ గోధుమల కుమారస్వామి మాట్లాడుతూ ఫిబ్రవరి 18న ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో జరిగిన సదస్సులో పలు తీర్మానాలతో కూడిన రిప్రజెంటేషన్‌ను ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన మంత్రులకు, ఎమ్మెల్యేలకు ఇవ్వడం జరిగిందన్నారు. తమ డిమాండ్లను సీఎం దష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇచ్చినప్పటికీ ఇంతవరకు నెరవేర్చ లేదన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి ఉద్యమకారులను గుర్తించి ఆదుకోవాలని కోరారు. సమావేశంలో మాజీ కార్పొరేటర్ మొహమ్మద్ నయీమ్, డాక్టర్ కేడల ప్రసాద్, మీర్జా అంజాద్, గోపనబోయిన రాజు, దుర్గా దాస్, నవరత్న ఆనంద్, నాగపురి శ్రీనివాస్, ధర్మపురి రామారావు, తెలంగాణ కొమురయ్య, ఐత నగేష్, చెరుకు ప్రవీణ్ కుమార్, ప్రకాష్, సుధాకర్, సతీష్ పాల్గొన్నారు.

దీనస్థితిలో ప్రభుత్వ ఐటీఐ కళాశాల

నవతెలంగాణ-కాశిబుగ్గ

ములుగు రోడ్డు సమీపంలోని ప్రభుత్వ ఐటిఐ కళాశాల కూలిపోయే దీనస్థితిలో ఉందని తక్షణమే దాని స్థానంలో కొత్త బిల్డింగ్ కట్టించాలని పీడీఎస్‌యూ వరంగల్ నగర ఉపాధ్యక్షుడు సోలా అర్జున్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం పీడీఎస యూ నగర కమిటీ ఆధ్వర్యంలో ములుగు రోడ్డులోని ఐటిఐ కళాశాలను సందర్శించారు. ఈసందర్భంగా సోలా అర్జున్ మాటా డుతూ ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో విద్యార్థులకు సరైన వసతులు లేవన్నారు. విద్యార్థులకు తాగునీరు, మరుగుదొడ్ల సౌకర్యం లేదని విద్యార్థులకు బోధించడానికి పేరుకు 31యంత్రాలు ఉన్నప్పటికీ అందులో మూడు నాలుగు మాత్రమే పనిచేస్తున్నాయన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి శిథిలావస్థలో ఉన్న వరంగల్ ఐటిఐ కళాశాల స్థానంలో నూతన భవనాన్ని నిర్మించాలని, విద్యార్థులకు సరిపడా ఉపాధ్యాయులను నియమించాలని అన్నారు. కార్యక్రమంలో పి డి ఎస్ యు నాయకులు మహేష్, జీవన్, రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల బిల్లులు చెల్లించాలి

నవతెలంగాణ-పర్వతగిరి

వరంగల్ జిల్లాలోని ఆయా గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం మన ఊరు-మనబడి పథకం ద్వారా పనులు చేసిన వారికి బిల్లులు చెల్లించాలని ఆర్‌ఎస్‌పి జిల్లా కార్యదర్శి వల్లందాసు కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. స్కూళ్ల అభివృద్ధి కోసం అభివృద్ధి కమిటీ చైర్మెన్లు అప్పులు చేశారని, నెలలు గడుస్తున్నా ఇంతవరకు వారికి బిల్లులు రాకపోవడంతో తెచ్చిన అప్పులకు వడ్డీలు పెరుగుతు న్నాయని, దీంతో వారు ఆర్థికంగా నష్ట పోతున్నారని ఆరోపించారు.కార్యక్రమంలో ఆర్‌ఎస్‌పి నాయకులు దుబ్బర సురేందర్, బానోతు పుణ్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ వారాహిదేవి గుప్త నవరాత్రి ఉత్సవాలు

నవతెలంగాణ-ములుగు

మండలంలోని ప్రేమ్ నగర్ గ్రామంలో కొలువుదీరిన శ్రీ షిరిడి సాయి బాబా మందిరంలో ఆలయ వ్యవస్థాపకులు ఆకుల రజిని ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో శ్రీ వారాహిదేవి గుప్త నవరాత్రి ఉత్సవాలు సోమవారం నుండి ప్రారంభమయ్యాయి. 50జంటలతో తొమ్మిది రోజుల పాటు ఈ కార్యక్రమాలు నిర్వహిస్తారని ప్రవీణ్ కుమార్ తెలిపారు.

పిల్లలను అంగన్‌వాడీల్లో చేర్పించాలి

నవతెలంగాణ/వెంకటాపురం

మూడేండ్లు నిండిన పిల్లలందరిని అంగన్వాడీ కేంద్రాల్లో చేర్పించాలని ఎసీడీపీఓ ముత్తమ్మ తెలిపారు. సోమవారం బర్లగూడెం గ్రామపంచాయతీల బర్లగూడెం అంగన్‌వాడీ కేంద్రంలో అమ్మ మాట- అంగన్‌వాడీ బాట కార్య క్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మూడేండ్లు నిండిన పిల్లలను అంగన్వాడి కేంద్రంలో చేర్పించాలని సూచించారు. కార్యక్రమంలో జిపి సెక్రెటరీ మౌనిక, స్కూల్ టీచర్, సూపర్వైజర్ పుష్పవతి, రమాదేవి పాల్గొన్నారు.

మత్తు పదార్థాలను అలవాటు చేసుకోవద్దు

ఎక్సైజ్ సీఐ స్వరూప

నవతెలంగాణ-పర్వతగిరి

విద్యార్థులు మత్తు పదార్థాల జోలికి వెళ్లి ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని వర్ధన్నపేట ఎక్సైజ్ సీఐ స్వరూప అన్నారు. వర్ధన్నపేట మండలంలోని ఉప్పరపల్లి ప్రభుత్వ పాఠశాలలో సోమవారం ఆంటీ డ్రగ్స్ అవగాహన సదస్సులో భాగంగా విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం 75వ వనమహత్సవ కార్యక్రమంలో భాగంగా వర్ధన్నపేట మండలం ఉప్పరపల్లి, నల్లబెల్లి గ్రామంలో ఈత, తాడిచెట్లు నాటారు.ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సబ్‌ఇన్‌స్పెక్టర్ గంగాధర్, సిబ్బంది టి వెంకటేశ్, సీహెచ్ రమేష్ బాబు, మానస పాల్గొన్నారు.

హామీలు అమలు చేయాలి

నవతెలంగాణ-పర్వతగిరి

రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ముది రాజ్‌లకు ఇచ్చిన హామీని పూర్తి స్థాయిలో అమలు చేయాలని సోమవారం వర్ధన్నపేట పట్టణంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. అనంతరం వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముదిరాజ్‌లను బీసీ డి నుండి బీసీ ఏలోకి మా ర్చాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లెబోయిన అశోకుమార్, జిల్లా అధ్యక్షుడు చొప్పరి సోమయ్య పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబాబాద్
మంగళవారం | జులై 16, 2024 | www.navatelangana.com

తొర్రూరు మున్సిపాలిటీని అభివృద్ధి చేస్తా: మున్సిపల్ చైర్మన్

నవతెలంగాణ-తొర్రూరు



పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డిల సహకారంతో తొర్రూరు మున్సిపాలిటీని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని స్థానిక మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య అన్నారు. సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని10వ వార్డులో సీసీ రోడ్డు పనులకు మున్సిపల్ వైస్ చైర్మన్ జినుగా సురేందర్ రెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎ ఎమ్మెల్యే సహకారంతో పట్టణంలోని ప్రతి వార్డులలో రూ.కోటి రూపాయల చొప్పున నిధులతో సిసి రోడ్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు దొంగరి రేవతి శంకర్, భూసాని రాము, తూనం రోజా ప్రభుదాస్, బిజ్జాల మాధవి అనిల్, కాంగ్రెస్ నాయకులు తూనం శ్రావణ్ కుమార్, ఎస్ కేఆర్‌సీ ఏఈ సాయి కృష్ణ, వార్డు నాయకులు తోట అశోక్, తోట శ్రీకాంత్, చాట్ల రవితేజ, మారిపల్లి ధనుష్, కట్టుకూరి గణేష్ రెడ్డి, దేవుడు నాగన్న తదితరులు పాల్గొన్నారు.

యూఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా వీరబాబు ఎన్నిక

నవతెలంగాణ-మరిపెడ



భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ (యూఎస్ ఎఫ్ ఐ) తెలంగాణ రాష్ట్ర ముఖ్య కార్యకర్తల సమావేశం ఆదివారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన సమావేశంలో నూతన రాష్ట్ర సహాయ కార్యదర్శి గా వీరబాబు పెద్ద బోయినను ఎన్నుకున్నట్లు ఆ సంఘ జాతీయ కో-కన్వీనర్ వంగూరి వెంకటేశ్వర్లు ప్రతిక ప్రకటన ద్వారా తెలిపారు. అనంతరం యూఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి వీరబాబు మాట్లాడుతూ.. విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ఉద్యమిస్తామని తెలిపారు.

ముదిరాజ్ కులస్తులను బీసీ-ఏలో చేర్చాలి

నవతెలంగాణ-కేసముద్రంరూరల్



రాష్ట్ర ప్రభుత్వం ముదిరాజ్ కులస్తుల అభివృద్ధికి కృషి చేయడంతో పాటు బీసీ-ఏలో చేర్చాలని ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కార్యదర్శి నీలం దుర్గేష్ కోరారు. కేసముద్రం మండల కేంద్రంలో సోమవారం ముదిరాజ్ మహాసభ మండల కార్యదర్శి లింగాల పిచ్చయ్య ఆధ్వర్యంలో బైక్ ర్యాలీని రాష్ట్ర కార్యదర్శి నీలం దుర్గేష్ ప్రారంభించారు. ఈసందర్భంగా కేసముద్రం తహసీల్దార్‌కు మెమోరాండం అందజేశారు. అనంతరం ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కార్యదర్శి నీలం దుర్గేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ పిలుపుమేరకు బీసీ-డీలో ఉన్న ముదిరాజులను బీసీ-ఏ లోకి చేర్చాలనే నినాదంతో ర్యాలీగా తరలివెళ్లి రెవెన్యూ కార్యాలయంలో మెమోరాండం అందజేయడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు గొడుగు శ్రీనివాస్, మహబూబాద్ జిల్లా చీఫ్ ప్రమోటర్ కొత్తూరు రమేష్, మహబూబాద్ జిల్లా కార్యదర్శి సూరయ్య , వెంకన్న , ఉప్పరపల్లి సొసైటీ అధ్యక్షులు వీరభద్రం, అర్పనపల్లి అధ్యక్షులు వీరయ్య ,పెనుగొండ శ్రీనివాస్, వెంకటగిరి మధుకర్, అరిగె విజయేందర్, విలేజ్ కేసముద్రం సంపత్ , తిమ్మంపేట విజేందర్, బీరువాడ అశోక్, మల్లేశం, ధర్మసరి మాలి, సుధాకర్ ఉప్పరపల్లి మాజీ సర్పంచ్ సారయ్య వివిధ గ్రామాల ముదిరాజ్‌లు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

విద్యార్థులకు టై బెల్టులు పంపిణీ

నవతెలంగాణ-మహబూబాబాద్



శ్రీ వాసవి సేవా ట్రస్ట్ మహబూబాబాద్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో గరైపల్లి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మహబూబాబాద్ పట్టణంలోని 19వ వార్డులో గల ఎంపీయూపీ మోడల్ స్కూల్లో 150 మంది విద్యార్థిని విద్యార్థులకు రూ. 10,500 విలువ గల టై, బెల్టులు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ (ఐవీఎఫ్)రాష్ట్ర ఉపాధ్యక్షులు తల్లాడ విజయ్ కుమార్ , వార్డు అధ్యక్షులు చిదిరాల శరత్, వాసవి సేవా ట్రస్టు ప్రధాన కార్యదర్శి గోపు రాము, హరీష్, ప్రధానోపాధ్యాయులు సమ్మయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఒంటరి మహిళలకు పెన్షన్లు ఇవ్వాలి..

నవతెలంగాణ-కేసముద్రం రూరల్:

కేసముద్రం స్టేషన్ లోని కట్టు కాలువ తండాలో సీఐటీయూ మండల కార్యదర్శి జల్లె జయరాజు ఆధ్వర్యంలో సమావేశమైన సందర్భంగా గత రెండు , మూడు సంవత్సరాల క్రితం భర్త చనిపోయిన ఒంటరి మహిళలకు పెన్షన్లు రాలేదని పెన్షన్ల కోసం దరఖాస్తు చేసుకున్న గత ప్రభుత్వం ఒంటరి మహిళలకు పెన్షన్లు ఇవ్వలేదన్నారు. గత ప్రభుత్వం పోయి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడు నెలలు కావస్తున్నా పింఛన ఊసే లేదన్నారు. ఈ ప్రభుత్వంలోనైనా ఒంటరి మహిళలకు, వృద్ధులకు, వికలాంగులకు పెన్షన్లు వస్తాయని ఎదురు చూస్తున్నారన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి దరఖాస్తులు స్వీకరించి పింఛన్లు తక్షణమే మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈకార్యక్రమంలో లౌడియా శారద, భూక్య రుక్మిణి, జాటోత్ కవిత, మంద మమత , ఓర్సు సోమలక్ష్మి , ఉపేంద్ర , విజయ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడు కొమ్ము రాజేందర్ సేవలు మరువలేనివి..

14 సంవత్సరాల సర్వీసులో విద్యార్థులకు రాష్ట్ర, జాతీయ స్థాయిలో శిక్షణ...

బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు ఘనసన్మానం

నవతెలంగాణ-ఇనుగుర్తి



కొందరు విద్యార్థులు బడికి వెళ్లాలంటేనే భయపడి పోతారు. పలానా టీచర్ ఈరోజు బడికి రాకపోతే బాగుంటుందనుకుంటారు. కాని మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండల కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ సెకండరీ పాఠశాలలో పీడీ కొమ్ము రాజేందర్(అంతర్జాతీయ బ్యాడ్మింటన్ అంపైర్)అనే ఉపాధ్యాయుడు రాకపోతే బడి బోసిపోతుందట. అందుకే పదోన్నతి బదిలీలపై బడి నుంచి వెళుతున్న ఈమాస్టారుకు కన్నీటి వీడ్కోలు తెలిపారు విద్యార్థులు. మండల కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలలో విధులు నిర్వహిస్తూ ఇటీవల పదోన్నతి బదిలీలపై ఉపాధ్యాయులు వేరే పాఠశాలలకు వెళ్ళగా పాఠశాలలో అభినందన సన్మానోత్సవం కార్యక్రమాన్ని సోమవారం రోజున ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో పని చేసిన పి.ఈటి. కొమ్ము రాజేందర్, శిరీష, కుమారస్వామి ఉపాధ్యాయులను పూర్వ విద్యార్థులు, గ్రామ ప్రజా ప్రతినిధులు శాలువాలతో సత్కరించారు.

ఎంతోమంది ఉపాధ్యాయులు పాఠశాలకు వస్తూ, వెళ్తుంటారు. కానీ పాఠశాలను పట్టించుకునే ఉపాధ్యాయులు అరుదుగా దొరుకుతారు. పిడి రాజేందర్ వచ్చిన క్రమం నుండి చారిత్రక గ్రామం ఇనుగుర్తిని ప్రపంచ స్థాయికి తీసుకువెళ్లిన ఘనత అంతర్జాతీయ బ్యాడ్మింటన్ అంపైర్ రాజేందర్ అన్నారు. విద్యార్థులతో పాటు తల్లిదండ్రులకు కూడా ఒక ఆదర్శనీయంగా కుటుంబ సభ్యుడిగా 14 సంవత్సరాలు పాఠశాలలో సేవలు అందించి విద్యార్థులను ఉన్నత స్థానంలో తమ క్రమశిక్షణతో నిలబెట్టారన్నారు. వారు పాఠశాల నుండి బదిలీ అవ్వడం గ్రామ ప్రజలకు తీరని లోటని గ్రామస్తులు తెలిపారు.

కన్నీరు పెట్టుకున్న గ్రామస్తులు..

పాఠశాలలో చదువుతున్న విద్యార్థులను పిడి. కొమ్ము రాజేందర్ ప్రతి ఒక్కరిని చదువుతోపాటు క్రీడలలో రాణించి పేద విద్యార్థులకు తమ వంతు సాయం చేసి బడి నుంచి వచ్చి పిల్లలను పాఠశాలకు తీసుకువెళ్లి క్రమశిక్షణతో ఉండేలా చూశారని ఇలాంటి సార్ మళ్లీ మా గ్రామానికి రాలేరని గ్రామ ప్రజలు కన్నీరు పెట్టుకున్నారు.

మాస్టారు మీరు వెళ్లొద్దు..

ఏ ఒక్క రోజు కూడా మమ్ములను కొట్టకుండా తమ బిడ్డలా చూసుకుంటూ ఆటలు ఆడుతున్న క్రమంలో ఎటువంటి సమస్యలు వచ్చిన పరిష్కరించి జిల్లా, రాష్ట్రస్థాయి పోటీలకు మమ్ములను తీసుకువెళ్లి క్రమశిక్షణతో ఉండేలా నేర్పిన మాస్టారు వెళ్లిపోవడం బాధగా ఉందని విద్యార్థులు కంటతడి పెట్టుకున్నారు."నేను విద్యార్థులకు నా కన్నా బిడ్డల కంటే ఎక్కువ ప్రేమను పంచాను. మంచి సంస్కారం నేర్పించాను. అందుకే వారు నాకు ఇలాంటి ప్రతిఫలం ఇచ్చారు. 14 ఏళ్లుగా నేను బడిలో సేవలందిస్తున్న నేను ప్రతి ఉపాధ్యాయుడికి ఒకటే చెబుతా. ఇష్టంతో వృత్తిని నిర్వర్తించాలి. అప్పుడే విద్యార్థులు మిమ్మల్ని ప్రేమిస్తారన్నారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు రూపారాణి, పాఠశాల శాశ్వత దాత వద్దిరాజు దేవేందర్, బ్రదర్, పీఏసీఎస్ చైర్మన్ దీకొండ వెంకన్న, పంజాల సోమ నరసయ్య, మాజీసర్పంచ్ దార్ల రామ్మూర్తి, పింగిలి శ్రీనివాస్, గుండు నాగన్న, ప్రణయ్ ఉపాధ్యాయులు యాకన్న, నారాయణ, సంపత్, సమ్మిరెడ్డి, ప్రవీణ్, పుల్లయ్య, పాషా, కిషన్, యాకన్న, దేవేందర్ విద్యార్థులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

కల్వల ప్రధానోపాధ్యాయుడి ధాతృత్వం

రూ.40 వేల టీషర్టులు, సామగ్రి పంపిణీ..

నవతెలంగాణ-కేసముద్రం రూరల్:



కేసముద్రం మండలంలోని కల్వల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో సోమవారం విద్యార్థులకు రూ.40 వేల విలువగల సామాగ్రి పంపిణి చేశారు. ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కళ్లెం వీరారెడ్డి తన సొంత ఖర్చులతో 80 మంది విద్యార్థులకు టీ షర్టులు, ఐడీ కార్డులు, టై, బెల్టులు సమకూర్చి తన ధాతృత్వం చాటుకున్నారు. ఈ సందర్భంగా కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బండారు నరేందర్ మాట్లాడుతూ వత్తి పట్ల అంకిత భావంతో పనిచేస్తూ విద్యార్థులకు విద్యతోపాటు అన్ని వసతులు కల్పిస్తున్న హెచ్ఎం. వీరారెడ్డి, ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ ఎం. మౌనిక ఉపాధ్యాయులు గనె యాదగిరి, డి.గోపి, వి.సుమలత, సీహెచ్. స్వరూప బి.హరిక్రిష్ణ , జి. కష్ణ, ఎం. శ్రీదేవి, విద్యా ర్థులు తదితరులు పాల్గొన్నారు .

సబ్సిడీలకు దరఖాస్తు చేసుకున్న లబ్దిదారులకు న్యాయం చేయాలి

నవతెలంగాణ-గార్ల:

గ్యాస్ సబ్సిడీ, గృహ జ్యోతి పథకం కింద దరఖాస్తులు చేసుకుని అధికారుల నిర్లక్ష్యం మూలంగా నష్టపోయిన లబ్ధిదారులకు ప్రభుత్వం న్యాయం చేయాలని న్యూ డెమోక్రసీ మండల కార్యదర్శి జి.సక్రు డిమాండ్ చేశారు. గ్యాస్ సబ్సిడీ, ఉచిత విద్యుత్ కు దరఖాస్తులు చేసుకుని అధికారులు, ప్రయివేట్ ఆపరేటర్ ల మూలంగా నష్టపోయిన లబ్ధిదారులకు న్యాయం చేయాలని న్యూడెమోక్రసీ మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం డిప్యూటీ తహశీల్దారు సుధాకర్‌కు వినతి పత్రం అందించారు. ఈకార్యక్రమంలో నాయకులు మనోహర్, బి.ప్రసాద్, మహేష్, అరుణ, పంతుల్య, వెంకటేశ్వర్లు, మంగీలాల్ తదితరులు పాల్గొన్నారు.

విభజన చట్టం ప్రకారం బయ్యారం లో ఉక్కు కర్మాగారం నిర్మించాలి

నవతెలంగాణ-గార్ల:

రాష్ట్ర విభజన చట్టంలో పొందుపరచినవిధంగా ఈసారైన మూడవసారి అధికారంలోకి వచ్చిన కేంద్ర బిజెపి ప్రభుత్వం బయ్యారం లో ఉక్కు కర్మాగారం నిర్మాణం చేపట్టాలని సీపీఐ జిల్లా కార్యదర్శి బి.విజయసారథి రెడ్డి డిమాండ్ చేశారు. మండలంలోని మద్దివంచ గ్రామంలో జనార్దన్ అధ్యక్షతన సోమవారం జరిగిన సీపీఐ పార్టీ నిర్మాణ కౌన్సిల్ సమావేశం లో ఆయన మాట్లాడారు. జిల్లా సమగ్ర అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి త్వరలో జరిగే జిల్లా కౌన్సిల్ సమావేశం లో భవిష్యత్తు కార్యక్రమాలు రూపొందిస్తామన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర సమితి సభ్యులు కట్టెబోయిన శ్రీనివాస్, నాయకులు జె.వెంకన్న రమేష్, నర్సమ్మ, భీమ్లాలు ఉన్నారు.

ఉపాధ్యాయినిలకు ఘన సన్మానం..

నవతెలంగాణ-బయ్యారం:



మండల కేంద్రంలోని ఎంపీపీఎస్ ప్రభుత్వ పాఠశాలలో సుదీర్ఘకాలం సేవలు అందించి పదోన్నతి, బదిలీల పై వేరే పాఠశాలకు వెళ్తున్న ముగ్గురు ఉపాధ్యాయినిలు కవిత, వసంత, పద్మలకు సహ ఉపాధ్యాయులు సోమవారం ఆత్మీయ వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం బాలునాయక్, స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం దేవేంద్రచారి, జెడ్పిఎస్ఎస్ బయ్యారం (బాలికల) హెచ్ఎం లక్ష్మణరావు, పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, ఏపిఎంసి చైర్మన్ తదితరులు పాల్గొన్నారు.

రుణాలు తీసుకున్న రైతులందరికీ రుణమాఫీ వర్తింపజేయాలి

నవతెలంగాణ-గార్ల:



వ్యవసాయ పంటల పెట్టుబడి నిమిత్తం రుణాలు తీసుకున్న ప్రతీ ఒక్క రైతు కు రూ.రెండు లక్షల రూపాయల రుణమాఫీని వర్తింపజేయాలని మాజీ ఎంపిపి, ముల్కనూరు ఎంపిటిసి మాళోత్ వెంకట్ లాల్ సోమవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ ప్రభుత్వం ఏకకాలంలో రూ.రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేసేందుకు మార్గదర్శకాలను విడుదల చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కానీ ఇందులో రుణాలు మాఫీ చేసేందుకు రైతు లకు రేషన్ కార్డును ప్రామాణికంగా తీసుకోవడం వలన ఎక్కువ మంది రైతు లు రుణాల మాఫీ కి నోచుకోలేరని చెప్పారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మాత్రమే రేషన్ కార్డులు ఇచ్చారని తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత గత పాలకుల పది సంవత్సరాల నిర్లక్ష్య పాలనలో రైతు లు రేషన్ కార్డు లు పొందలేక పోయారన్నారు. రూ. రెండు లక్షల రూపాయల రుణమాఫీ కి రేషన్ కార్డులను ప్రామాణికంగా తీసుకోవద్దని రుణాలు తీసుకున్న ప్రతి రైతుకు రుణమాఫీ చేసేందుకు కృషి చేయాలని సీఎంరేవంత్ రెడ్డి ని విజ్ఞప్తి చేశారు.